విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 260 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 25 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 260 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 25 FRIDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## మహారాష్ట్ర ఎన్నికలు.. అజిత్ పవార్‌కు సుప్రీంకోర్టులో ఊరట



ముంబయి: త్వరలో మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కు సుప్రీంకోర్టు లో ఊరట దక్కింది.ఎన్నికల్లో గడియారం గుర్తును అజిత్ పవార్ వర్గం ఉపయోగించుకోవచ్చని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శరద్ పవార్ వర్గానికి నష్టం వాటిల్లకుండా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించబోమన్న హామీ పత్రాన్ని సమర్పించాలని అజిత్ వర్గానికి ఆదేశించింది.ఎన్నికల వేళ.. అజిత్ పవార్ వర్గం 'గడియారం' గుర్తును వినియోగించకుండా నిరోధించాలని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఎన్నో ఏళ్ల పాటు ఎన్సీపీ అధ్యక్షుడిగా వ్యవహరించిన శరద్ పవార్.. ఆ పార్టీ, గుర్తు (గడియారం)తో తనకున్న అనుబంధాన్ని పిటిషన్‌లో వెల్లడించారు. దీనివల్ల ఓటర్లలో గందరగోళాన్ని సృష్టించకుండా.. అజిత్ పవార్ వర్గం కొత్త గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది.

**అలా చేస్తే.. చర్యలు తప్పవు**

ఎన్నికల్లో గడియారం గుర్తును అజిత్ పవార్ ఉపయోగించుకోవచ్చంటూ సుప్రీం ఆదేశించింది. అయితే.. ప్రచార సమయంలో శరద్ పవార్ వర్గానికి నష్టం వాటిల్లకుండా గమనిక ద్వారా ప్రజలకు స్పష్టంగా తెలపాలని పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించబోమని నవంబర్ 6లోగా హామీ పత్రాన్ని సమర్పించాలని అజిత్ వర్గానికి ఆదేశించింది. ఒకవేళ ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు చేపడతామని హెచ్చరించింది.కాగా.. ఎన్సీపీని చీల్చి శిందే వర్గంలో చేరిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించింది. అంతేకాకుండా, ఆ పార్టీ జెండా, ఎన్నికల గుర్తు (గడియారం)ను కూడా వారికే కేటాయించింది. శరద్ చంద్ర పవార్ వర్గానికి.. 'బూరుగ ఊదుతున్న వ్యక్తి' గుర్తును ఈసీ ఖరారు చేసింది. గడియారం కోసం న్యాయపోరాటం చేసిన శరద్ పవార్‌కు సుప్రీంకోర్టులో నిరాశే మిగిలింది.


## జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదాకు యత్నాలు..

### ప్రధానితో భేటీ అయిన ఒమర్ అబ్దుల్లా



దిల్లీ: జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి దిల్లీలో పర్యటిస్తోన్న నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గురువారం ప్రధాని మోదీ తో భేటీ అయ్యారు.జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. తాజాగా భేటీలో ఆ తీర్మానాన్ని ప్రధానికి అందించనున్నట్లు తెలుస్తోంది.ప్రధానిని కలుసుకోవడానికి ముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఒమర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా పునరుద్ధరణ అంశంపై వీరిద్దరూ చర్చించినట్లు సమాచారం. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హామీ లభించిందని కథనాలు వెలువడ్డాయి. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 90 స్థానాల శాసనసభలో ఎన్‌సీ 42 సీట్లలో, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది.

## రూ.45,300 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రహదారులు



అమరావతి: రూ.45,300 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణం జరగనుందని, 6 ప్రాజెక్టులు బిడ్డింగ్ దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.15 ప్రాజెక్టులు నిలిచిపోయాయని, 75 ప్రాజెక్టులకు భూసేకరణ సమస్యలు, 23 ప్రాజెక్టులకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నాయన్నారు. మొత్తం 95 ప్రాజెక్టులకు వివిధ సమస్యలు ఉన్నాయని వివరించారు.రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికీ 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టుకు 15 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు రూ.18 వేల కోట్లతో పనులన్నీ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లలో రూ.50 వేల కోట్లతో పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం జరగనుందన్నారు. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ మారనుందని తెలిపారు. ఆక్వా, హార్టికల్చర్ ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

## జగన్ అక్రమ ఆస్తులపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలి : మాజీ మంత్రి డొక్కా



గుంటూరు: నైతిక విలువలు లేకుండా సొంత తల్లి, చెల్లిని కోర్టు ద్వారా ఇబ్బందులు పెట్టడం చూస్తే.. వైకాపా అధినేత జగన్ చరిత్రహీనుడిగా నిలవబోతున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు.గుంటూరులోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గతంలో, ప్రస్తుతం ఉన్న ఆస్తులు.. వాటి విలువ ఎంతో చెప్పాలని జగన్‌కు సూచించారు. జగన్ అక్రమ ఆస్తులపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చలు జరపాలని కేంద్రాన్ని కోరారు.జగన్ బరితెగింపు చూస్తే.. కేంద్ర ఆర్థిక సంస్థల్లో కొందరు ఆయన ద్వారా లబ్ధి పొందుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రధాని మోదీ దీనిపై తక్షణమే ప్రత్యేక చర్చలు జరిపి.. చర్యలు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం కూడా ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి జగన్ ఆస్తులను జాతీయం చేయాలని కోరారు. ప్రజల ఆస్తులను అప్పనంగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డి ఆస్తులపై కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు.

## ఏపీ హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిల నియామకం..


### కేంద్ర న్యాయశాఖ మంత్రి ట్వీట్



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులోనే న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లను అదనపు జడ్జిలుగా నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది.వీరి నియామకం కోసం ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో చర్చించిన తర్వాత వీరిని ఏపీ హైకోర్టులో అదనపు జడ్జిలుగా నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ 'ఎక్స్'లో వెల్లడించారు. అలాగే, కర్ణాటక హైకోర్టులో అదనపు జడ్జిగా ఉన్న జస్టిస్ సిద్ధయ్య రాచయ్యను అదే హైకోర్టులో శాశ్వత జడ్జిగా నియమించినట్లు తెలిపారు.ప్రస్తుతం ఏపీ హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సీజేగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ఏపీ


## ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్.. అమరావతికి కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం

దిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు.రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు.ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది.ఏపీ, బిహార్ రాష్ట్రాలకు రెండు రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ రెండు



ప్రాజెక్టుల నిర్మాణానికి అంచనా వ్యయం మొత్తంగా రూ.6,798 కోట్లు. ఇందులో అమరావతి రైల్వే లైన్‌కు రూ.2,245 కోట్లు కాగా.. బిహార్‌లో రైల్వే లైన్‌కు రూ.4,553 కోట్లు కేటాయించింది.ఏపీలో కొత్త రైల్వే లైన్ అమరావతి మీదుగా ఎర్రుపాలెం నుంచి నంబూరు మధ్య ఏర్పాటు కానుంది.అంతరిక్ష రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు IN-SPACe ఆధ్వర్యంలో రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఫండ్ దాదాపు 40 స్టార్టప్‌లకు తోడ్పాటు అందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా పోటీతత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ప్రోత్సహం కల్పించేలా ఈ నిధి ఉపయోగపడనుంది. బిహార్‌లో రూ.4,553 కోట్లతో నర్కతియాగంజ్-రక్సాల్-సీతామర్హి-దర్భంగాబీ సీతామర్హి-ముజఫర్‌పుర్ కారిడార్ డబ్లింగ్‌కు పనులు చేపట్టనున్నారు. మొత్తంగా 256 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టుతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరనుంది. నేపాల్ అంతర్జాతీయ సరిహద్దుకు సమాంతరంగా కొనసాగే ఈ రైల్వే లైన్.. కాఠ్‌మాండూ, జానక్‌పుర్, లుంబినీ మధ్య ఆహార ధాన్యాలు, ఎరువులు, సిమెంట్, కంటెయినర్లను వేగంగా తరలించేందుకు ప్రత్యామ్నాయంగా ఉండనుంది.ఏపీ, బిహార్‌లలో చేపట్టే ఈ ప్రాజెక్టులను నాలుగేళ్లలో పూర్తి చేయనున్నారు.

## 'ఐరాసలో సంస్కరణలు తక్షణ అవసరం' - బ్రిక్స్ వేదికగా జైశంకర్ ఉద్ఘాటన



న్యూఢిల్లీ : ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన .. ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు."ప్రపంచక్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. వాస్తవానికి, కొత్త రూపాలను, గుణాలను ఆయా దేశాలు స్వీకరించాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి" అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి, అనేక సంక్షోభాలు గ్లోబల్ సౌత్‌పై మరింత భారం మోపాయన్న ఆయన.. ఆరోగ్యం, ఆహారం, ఇంధన భద్రతకు సంబంధించిన ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయన్నారు.సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్ జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు. ప్రత్యేకంగా ఐరాస భద్రతా మండలి లోని శాశ్వత, తాత్కాలిక విభాగాల్లో తక్షణ సంస్కరణలు అవసరమని బ్రిక్స్ వేదికగా ఉద్ఘాటించారు.

## చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధం: వైఎస్ షర్మిల



అమరావతి: చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అనడం శతాబ్దపు పెద్ద జోక్ అని వ్యాఖ్యానించారు. ఆస్తుల వ్యవహారంలో ఆమె.. జగన్‌కు పలు ప్రశ్నలు సంధించారు. "ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలను మార్చారు. కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకువచ్చారు. అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారు. ఆస్తులను లాక్కోవడానికి కారణంగా చెబుతున్నారు కానీ వాస్తవం కాదు. ఈడీ కేసులు, బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబుతున్నారు. సరస్వతి కంపెనీ షేర్లను ఈడీ అటాచ్ చేయలేదు.రూ.32 కోట్ల విలువైన కంపెనీ భూమిని ఈడీ అటాచ్ చేసింది. కంపెనీ షేర్లను ఎప్పుడూ ఈడీ అటాచ్ చేయలేదు. ఏ సమయంలోనైనా షేర్లను బదిలీ చేసుకోవచ్చు. ఏ కంపెనీ ఆస్తులనైనా ఈడీ అటాచ్ చేసినా.. షేర్ల బదిలీని ఆపలేదు. 2016లో ఈడీ అటాచ్ చేసినందున షేర్ల బదిలీ చేయకూడదని జగన్ వాదిస్తున్నారు. షేర్లు బదిలీ చేస్తే బెయిల్ రద్దవుతుందని వాదిస్తున్నారు. 2019లో 100శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై సంతకం ఎలా చేశారు? అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో క్లాసిక్, సండూరు షేర్ల కొనుగోలుకు ఎలా అనుమతి ఇచ్చారు? షేర్లను రూ.42 కోట్లకు కొనుగోలుకు తల్లికి ఎలా అనుమతి ఇచ్చారు? అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో జగన్, అతని భార్య షేర్లను తల్లి గిఫ్ట్‌డీడ్ ఎలా ఇచ్చారు?" అని షర్మిల ప్రశ్నించారు."ఇటీవల జగన్ ఓడాక ఈ ప్రాజెక్టును వదులుకోవడం ఇష్టం లేదు. భారతి సిమెంట్స్ బ్యానర్ కింద సరస్వతి సిమెంట్ చేపట్టాలని యత్నం. అందుకే ఇప్పుడు ఈడీ అటాచ్ అంశాన్ని లేవనెత్తారు. షేర్లు బదిలీ చేయలేమని జగన్ చెబుతున్నారు. కంపెనీ భూమి తప్ప షేర్లు అటాచ్ చేయనందున షేర్లు బదిలీ చేయవచ్చు" అని వివరించారు.

## చర్చలకు ఉండే శక్తి ఇదే.. చైనాతో గస్తీ ఒప్పందంపై రాజ్‌నాథ్ సింగ్



దిల్లీ: వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్- చైనాల మధ్య ఇటీవల కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే.ఈ ఒప్పందంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఈ సందర్భంగా చర్చలకు ఉండే శక్తి ప్రాముఖ్యతను వివరించారు."పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఇరుదేశాల మధ్య సరిహద్దు పరిస్థితులను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్, కీలక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ఒప్పందంలో స్పష్టంగా ఉంది. కీలక ప్రాంతాల్లో పెట్రోలింగ్, పశువుల మేత విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఈ భేటీ ద్వారా సమస్య పరిష్కారాలకు అవకాశం దొరికింది. చర్చలు ఫలించాయి. చర్చలకు ఉండే శక్తి ఇదే" అని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. కాగా.. ఎల్‌ఏసీ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై భారత్- చైనా కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ ఒప్పందాన్ని ఇరుదేశాధినేతలు ఆమోదించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## అధిక జనాభా వరమా!

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఇష్టమున్నా లేకున్నా జనాభా అంశంపై చర్చ ఊపందుకుంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మరో ఏణ్ణర్థంలో ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో ఈ చర్చ ఎంతో అవసరమైనదీ, తప్పనిసరైనదీ. అయితే ఇందులో ఇమిడివున్న, దీనితో ముడిపడివున్న అనేకానేక ఇతర విషయాలను కూడా స్పృశిస్తే ఈ చర్చ అర్థవంతంగా ఉంటుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామూహిక వివాహాల సందర్భంగా సోమవారం కొత్త దంపతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, '2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన పుణ్యమా అని చిన్న కుటుంబానికి బదులు ఎక్కువమంది సంతానాన్ని కనాలని ఆశీర్వదించే రోజులొచ్చేశాయి' అని వ్యాఖ్యానించటం గమనించదగ్గది. తెలుగునాట అష్టయిశ్వర్యాలు లభించాలని దంపతులను ఆశీర్వదించినట్టే తమిళగడ్డపై కొత్త దంపతులకు 16 రకాల సంపదలు చేకూరాలని ఆకాంక్షించటం సంప్రదాయం. ఆ ఆకాంక్షను పొడిగించి ఎక్కువమంది పిల్లల్ని కనాలని ఆశీర్వదించాల్సి వస్తుందన్నది ఆయన చమత్కారం. ఆ మాటల వెనక ఆంతర్యం చిన్నదేమీ కాదు. పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యాక లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలూ అమాంతం 753కు చేరుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. అంటే ఒక్కసారిగా 210 స్థానాలు పెరుగుతాయన్న మాట! ఆ నిష్పత్తిలో శాసన సభల్లో సైతం సీట్ల పెరుగుదల ఉంటుంది. జనాభా పెరుగుదల రేటులో తీవ్ర వ్యత్యాసాలు కనబడుతున్న నేపథ్యంలో అధిక జనాభాగల ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలూ... ఆ పెరుగుదల అంతగా లేని దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సంఖ్యలో స్థానాలూ వస్తాయన్నది ఒక అంచనా. మరో మాటలో చెప్పాలంటే జనాభా నియంత్రణపైనా, విద్యపైనా, ఆర్థికాభివృద్ధిపైనా పెద్దగా దృష్టి పెట్టని రాష్ట్రాలు లాభపడబోతున్నాయన్నమాట! దేశంలో చివరిసారిగా 1976లో పునర్విభజన జరిగింది. ఈ ప్రక్రియ క్రమం తప్పకుండా చేస్తే సమస్యలకు దారి తీయొచ్చన్న కారణంతో 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి పునర్విభజన ప్రక్రియను 2000 వరకూ స్తంభింపజేశారు. అయితే 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. దాని ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య, వాటి పరిధి 2026 తర్వాత జరిగే జనగణన వరకూ మారదు. అయితే ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలను హేతుబద్ధీకరించవచ్చు. దాని పర్యవసానంగా ఉమ్మడి ఏపీ అసెంబ్లీలోని 294 స్థానాల సంఖ్య మారకపోయినా ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో జిల్లాలవారీగా సీట్ల సంఖ్య మారింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాగే జరిగింది. ప్రతి రాష్ట్రానికీ దాని జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్‌సభలో ప్రాతినిధ్యం కల్పించాలని మన రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దేశంలో ప్రతి ఒక్కరి ఓటు విలువా ఒకేవిధంగా ఉండాలన్నది దీని ఆంతర్యం. 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా వేయక తప్పలేదని కేంద్రం ప్రకటించింది. కనుక వాస్తవ జనాభా ఎంతన్నది తెలియకపోయినా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని సాంకేతిక బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ సంఖ్యను 142 కోట్లుగా లెక్కేస్తున్నారు. రాష్ట్రాలవారీగా జనాభా ఎంతన్న అంచనాలు కూడా వచ్చాయి. దాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఉత్తరప్రదేశ్ నుంచి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 80 కాస్తా 128కి చేరుతాయి. బిహార్‌కు ఇప్పుడు 40 స్థానాలున్నాయి. అవి 70కి ఎగబాకుతాయి. అలాగే మధ్యప్రదేశ్‌కు ఇప్పుడున్న 29 నుంచి 47కూ, రాజస్థాన్‌కు ప్రస్తుతం ఉన్న 25 కాస్తా 44కు పెరుగుతాయని అంచనా. మహారాష్ట్రకు ప్రస్తుతం 48 ఉండగా అవి 68కి వెళ్లే అవకాశం ఉందంటున్నారు. కానీ అదే సమయంలో జనాభా నియంత్రణలో విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య స్వల్పంగా ఉంటుంది. దేశ జనాభా వేగంగా పెరుగుతున్నదనీ, ఇదే కొనసాగితే భవిష్యత్తులో అందరికీ చాలినంత ఆహారం లభ్యం కావటం అసాధ్యమన్న అభిప్రాయం ఒకప్పుడుండేది. ఎమర్జెన్సీ రోజుల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన ఉదంతాలకు లెక్కేలేదు. మొత్తంగా జనాభా పెరుగుతూనే ఉన్నా, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశం మనదే అయినా గడిచిన దశాబ్దాల్లో పెరుగుదల రేటు తగ్గింది. ఈ తగ్గుదల సమంగా లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా, ఉత్తరాది రాష్ట్రాల్లో స్వల్పంగా నమోదవుతోంది. ఉదాహరణకు 1951లో తమిళనాడు జనాభా బిహార్ కంటే స్వల్పంగా అధికం. 6 దశాబ్దాల తర్వాత బిహార్ జనాభా తమిళనాడుకన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ! దక్షిణాదిన జనాభా పెరుగుదల పెద్దగా లేకపోవటానికి ఆర్థికాభివృద్ధి, స్త్రీలు బాగా చదువు కోవటం, దారిద్ర్యం తగ్గటం ప్రధాన కార ణాలు. దేశ జనాభాలో 18 శాతంగల దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీకి 35 శాతం వాటా అందిస్తున్నాయి. కుటుంబాల్లో స్త్రీల నిర్ణయాత్మక పాత్ర ఉత్తరాదితో పోలిస్తే పెరిగింది. కీలకాంశాల్లో ఉత్తరాది రాష్ట్రాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఈ వైఫల్యం వరం కావటం న్యాయమేనా? స్టాలిన్ మాటల ఆంతర్యం అదే. మరికొందరు నేతలు జనాభా పెంచమంటూ ముసిముసి నవ్వులతో సభల్లో చెబుతున్నారు. ఇది నవ్వులాట వ్యవహారం కాదు. పునరుత్పాదక హక్కు పూర్తిగా మహిళలకే ఉండటం, అంతిమ నిర్ణయం వారిదే కావటం కీలకం. అసలు పునర్విభజనకు జనాభా మాత్రమే కాక, ఇతరేతర అభివృద్ధి సూచీలనూ, దేశ ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రాల పాత్రనూ పరిగణనలోకి తీసుకోవటం అవసరం. ఈ విషయంలో విఫలమైతే దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి పెరగటం ఖాయమని కేంద్రం గుర్తించాలి.


# జిల్లాలోని డిజిటల్ అసిస్టెంట్లు జిల్లా పంచాయతీ అధికారి బాలకృష్ణ రెడ్డికి వినతి



రామసముద్రం.అక్టోబర్ 24 రాయల్ జర్నలిజం: పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్లు అసోసియేషన్ ద్వారా జిల్లా పంచాయితీ అధికారి పి బాలకృష్ణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ ద్వారా వారి సమస్యలను విన్నవించుకున్నారు. జిల్లా లోని పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్ల అందరి సీనియారిటీ జాబితా తయారు చేసి విడుదల చేయమని కోరడమైనది. ఆధార్ సెంటర్ ఉన్న డిజిటల్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. బి ఎల్ ఓ విధులు నుండి డిజిటల్ అసిస్టెంట్లకు మినహాయింపు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఇందుకు జిల్లా పంచాయితీ అధికారి సానుకూలంగా స్పందించి మీ విజ్ఞప్తి మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో లో అన్నమయ్య జిల్లా డిజిటల్ అసిస్టెంట్లు రామసముద్రం మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికకు ఒంటిమిట్ట నిలయంగా మారుతుంది

రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 24: ఆధ్యాత్మిక కు ఒంటిమిట్ట మండలం రాబోయే కాలంలో నిలయంగా మారుతుందని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట అరుంధతి కాలనీలో నిర్వహిస్తున్న, మాతమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికి, ఆలయ ప్రదక్షిణ కావించి, గ్రామోత్సవానికి సిద్ధంగా ఉన్న మాతమ్మ రాతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ ని, విగ్రహ ప్రతిష్ట కార్య నిర్వాహకులు చెంచు గార్ల పుల్లయ్య, శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈయన వెంట బిజెపి




మండల అధ్యక్షుడు బాలరాజు శివరాజు, కార్యదర్శి పేరూరు కొండయ్య, టిడిపి మండల కార్యదర్శి బొబ్బిలి రాయుడు, నాయకులు రఘురాం రెడ్డి, గంగిరెడ్డి విచ్చేశారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్!

### పెద్దిరెడ్డి కుటుంబాన్ని హెచ్చరించిన టిడిపి నాయకులు


### గోపాలకృష్ణ ను పరామర్శించిన జగన్ మోహన్ మోహన్ రాజు, జయచంద్రారెడ్డి,మల్లికార్జున నాయుడు



తంబళ్లపల్లె అక్టోబర్ 24 రాయల్ జర్నలిజం బీతంబళ్లపల్లె మండలం, కన్నెమడుగు పంచాయతీ కె రామిగానిపల్లె కు చెందిన గోపాలకృష్ణ పై దాడి చేసిన వైకాపా నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు లు హెచ్చరించారు. గురువారం వారు వైకాపా నాయకుల చేతిలో తీవ్రంగా గాయపడి తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాలకృష్ణ ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యను అడిగి తెలుసుకున్నారు. నీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని గోపాలకృష్ణకు హామీ ఇచ్చి కొంత ఆర్థిక సాయం అందించారు. గత మూడు రోజుల క్రితం ఇంటి స్థల వివాదంలో వైకాపా నాయకులు గోపాలకృష్ణ పై మారణాయుధంతో దాడి చేసి తలకు తీవ్రం గా గాయపరిచారు. ఈ విషయమై స్థానిక పోలీసులు స్పందించలేదని టిడిపి నాయకులు కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, జయచంద్రారెడ్డి, మల్లికార్జున నాయుడులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం లో పెద్దిరెడ్డి కుటుంబం అండతో వైకాపా నాయకులు రెచ్చిపోతున్నారని మా కార్యకర్తలపై దాడులకు పాల్పడితే ఖబర్దార్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీసులు ఈ దాడి కేసును నిర్వీర్యం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని నిందితులను కఠినంగా శిక్షించేలా చూస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో కక్ష సాధింపు చర్యలకు పూనుకోమని సమన్వయం పాటిస్తున్నామని మా మంచితనాన్ని అలుసుగా తీసుకుని దౌర్జన్యాలు , దాడులకు పాల్పడి అరాచకం సృష్టించాలని చూస్తే పర్యవసానం వేరుగా ఉంటుందని ఘాటుగా స్పందించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో గత వైకాపా నాయకుల పాలన దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలతో ప్రజల్లో భయాందోళనలు ఉండేవని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి పాలనతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పెద్దిరెడ్డి కుటుంబం తంబళ్లపల్లె లో మరో మారు టిడిపి కార్యకర్తలను, ప్రజలను,బెదిరించాలని చూస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని భవిష్యత్తులో ప్రజలే తిరగబడి తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని చెప్పారు. నాడు పెద్దిరెడ్డి కుటుంబం తంబళ్లపల్లెలో ఇసుక, మైనింగ్, మద్యం మాఫియా తో పాటు నిరుపేదల భూములు ఆక్రమించారని ఇకపై వారి ఆటలు సాగవని త్వరలో వారు చేసిన పాపాలకు పరిహారం చెల్లించక తప్పదని తెలిపారు. వారు నిరుపేదల నుండి ఆక్రమించిన భూములను చట్టపకారం స్వాధీనం చేసుకొని ప్రజలకు పంచి పెడతామన్నారు. నేడు కూటమి పాలనలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్యాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం ఆర్థిక లోటు తో కొట్టుమిట్టాడుతున్నా చంద్రబాబు నాయుడు తన పరిపాలన దక్షతతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్నట్లు ప్రశంసించారు. ప్రతి ప్రభుత్వ పథకం కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తంబళ్లపల్లెను వ్యవసాయం, పారిశ్రామిక రంగంతోపాటు నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ఓ ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నట్లు జయచంద్ర రెడ్డి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే వైకాపా నాయకులకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. వారి వెంట టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీజెడ్పిటిసి రామచంద్ర, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి,బేరి శ్రీనివాసులు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, బీసీ నాయకుడు సామిరెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, చంద్రశేఖర్, శ్రీనివాసులు యువ నాయకులు ధనశేఖర్, నాగేంద్ర నాయుడు, రామలింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, కన్నమడుగు బాబు, రామచంద్రారెడ్డి, సోమశేఖర్, రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, గట్టుమీద శంకర్ రెడ్డి, శ్రీనివాసులు, పేర్ల మాబు, ఆనంద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తల కోసం ఏ త్యాగానికైనా నేను సిద్ధం: దాసరిపల్లి జయచంద్రారెడ్డి

బి.కొతకోట అక్టోబర్ 24 రాయల్ జర్నలిజం : తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్త కోసం అహర్నిశలు ఏ త్యాగానికైనా నేను సిద్ధంగా ఉన్నానని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం ఆయన సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు లతో కలిసి బి. కొత్తకోట మండలం బండ వారి పల్లి పంచాయతీ పెద్దపల్లి లోని టిడిపి కార్యకర్త నాగరాజు ను పరామర్శించారు. నాగరాజుకు ఈ మధ్యకాలంలో బైక్ యాక్సిడెంట్ లో తన కుడికాలు కోల్పోవడం బాధాకరం. ఈ విషయమై జయ చంద్రారెడ్డి నాగరాజును ఆయన స్వగృహంలో పరామర్శించి యాక్సిడెంట్ జరగడం విచారకరమని ఆరోగ్యం కాపాడుకోవాలని మీ కుటుంబానికి సదా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాగరాజు కు వికలాంగ పెన్షన్ మంజూరు తో పాటు వికలాంగుల జాబితాలో ప్రభుత్వ ఉద్యోగం రావడానికి శాయశక్తుల కృషి చేస్తానని మీ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తేవాలని మీ కుటుంబ సభ్యునిగా ఆదుకోవడానికి మీకు అండగా నాతోపాటు తెలుగుదేశం పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం కార్యకర్త నా ఇంటి సభ్యులతో సమానమని వారికి అండగా నిలవడానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని వారి శ్రేయస్సు కోసం అహర్నిశలు అందుబాటులో ఉంటానని ధీమాగా చెప్పారు.



తంబళ్లపల్లె నియోజకవర్గం లో వైకాపా నాయకులు మా కార్యకర్తలపై జులుం ప్రదర్శిస్తే సహించేది లేదని మా నాయకుడు చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో మా సహనాన్ని అలుసుగా తీసుకుంటే మా సత్తా చూపిస్తామన్నారు. భవిష్యత్తులో పెద్దిరెడ్డి కుటుంబం చేసిన దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులు, భూ అక్రమాలు, ఇసుక, మైనింగ్, మద్యం మాఫియా పై చట్టబద్ధంగా శిక్ష ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అరాచకాలను ప్రజలకు అవగాహన కల్పించి భవిష్యత్తులో పెద్దిరెడ్డి కుటుంబాన్ని దోషిగా నిలబెట్టి తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి ప్రజలే తరిమికొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని జోష్యం చెప్పారు. ఆయన వెంట బి. కొత్తకోట మండలం లోని తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతరాజుపల్లె క్రీడాకారులు..



రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట అక్టోబర్ 24:బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం కడపలో జరిగిన జిల్లా స్థాయి NETBALL పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతరాజుపల్లె క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభాపాటవాలు కనపరిచి 5 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అండర్ 17 క్యాటగిరీలో బాలుర విభాగంలో ఎం. విజయ్ అలాగే బాలికల విభాగంలో బి .రమ్య , టి. సుచిత్ర ఎంపిక కావడం జరిగింది. వీరు నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవలసి ఉంటుంది. అలాగే అండర్ 14 క్యాటగిరిలో రోహిణి మరియు అభిలాష్ ఎంపీక కావడం జరిగింది వీరు వైజాగ్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవలసి ఉంటుంది. అలాగే ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కడపలోని జిల్లా స్టేడియం BASKET BALL జరిగిన ఎంపికల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతరాజుపల్లి క్రీడాకారులు అండర్ 17 క్యాటగిరి లో జి . ఓబయ్య అలాగే బాలికల కేటగిరిలో బి .లావణ్య ఎంపిక కావటం జరిగింది . అండర్ 14 బాలుర విభాగంలో గౌతమ్ ఎంపిక కావడం జరిగింది. వీరు మదనపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనవలసి ఉంటుందని ఫిజికల్ డైరెక్టర్ పి. వెంకటసుబ్బయ్య తెలియజేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు పి. గంగరాజు గారు అలాగే విద్యా కమిటీ చైర్మన్ నరసింహులు గారు అలాగే ఇతర ఉపాధ్యాయు బృందం ఎంపికైన క్రీడాకారులను అభినందించడం జరిగింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



లక్కిరెడ్డిపల్లి:అక్టోబర్ 24 రాయల్ జర్నలిజం : లక్కిరెడ్డిపల్లి మండలంలోని దేవలంపల్లి పిహెచ్‌సి మరియు కోనంపేట పిహెచ్‌సి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యన్ కొండయ్య సందర్శించారు. మెడికల్ ఆఫీసర్స్ , వైద్య సిబ్బంది తో సీజనల్ వ్యాదులు, డైయేరియా, వైద్య శిబిరలు, ఇమ్యునైజషన్, ఎఫ్ఆర్‌సి, టీ. బి అన్ని నేషనల్ ప్రోగ్రాం ల పై సిబ్బంది కి సూచ నలు, సలహాలు ఇచ్చారు. వైద్య సిబ్బంది అప్రమత్తం గా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సిద్దయ్య, డాక్టర్ నజీయా, డాక్టర్ సుమలత,డాక్టర్ రిజ్వవ్ ,సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్,ఎంపిహెచ్ఈఓయన్ దేవదానంవైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలకకు కూత వేటు దూరంలో..

### రహదారిపై వృథా గా పోతున్న నీరు....లబోదిబోమంటున్న జనం..

### పైపులైన్ కు మరమ్మత్తు ఎప్పుడో...?



రాయల్ జర్నలిజం,రాయచోటి అక్టోబర్24 : గుక్కెడు నీటి కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారు. కానీ నడి రోడ్డుపై నీరు వృథా గా పోతుండటం చూసి ప్రజలు పురపాలక సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలోకి వెళ్లితే...అన్నమయ్య జిల్లా కేంద్రంలో ని రాయచోటి పురపాలక కార్యాలయం కూత వేటు దూరం లోని బస్టాండు ఎదురుగా బస్టాండ్- బంగ్లా కు వెళ్లు రోడ్డు క్రింద వెలిగల్లు పైప్ లైన్ పగలిపోయి నీరు వృథా గా పోతోంది. ఆ రోడ్డు వైపు జిల్లా, పురపాలక సంఘము సిబ్బంది, పాలకులు వెళుతున్నా నీరు వృథా గా వెళ్లుతున్న దృశ్యం వారి కళ్లకు కనపడినా వారు చూసి చూడనట్లు వెళుతున్నారని పురపాలక జనం ఆరోపిస్తున్నారు. పోయిన పైపు లైన్ కు మరమ్మత్తులు చేపట్టాల్సిన పురపాలక అధికారులు నిద్రావస్థలో జో గోగుతున్నారని పురపాలక జనం వాపోతున్నారు. నడిరోడ్డు పైన ఇలా నీరు వృథా గా పోతూ ఉంటే మారుమూల వార్డులో ఉన్న జనం పరిస్థితి ఏమిటని పట్టణంలోని జనం పురపాలక సిబ్బంది పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. నీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్న జనంకు వృథా గా పోతున్న నీటి ని చూసి పురపాలక సిబ్బంది పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు కానీ, జిల్లా స్థాయి అధికారులు కానీ ,పురపాలక సిబ్బంది కానీ వృధాగా పోతున్న నీటి పైపుకు మరమ్మతులు చేసి నీరు వృధాగా పోకుండా చూడాలని పలువురు జనం కోరుతున్నారు.

# సూపర్ 6 ప్రజలు ఎదురుచూపులు

- కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం..
- తల్లికి వందనం (అమ్మఒడి) పథకాన్ని ఎప్పుడు ఇస్తారు...
- ఫీజు రీయంబర్స్ మెంట్ పై నోరు మెదపడం లేదు...
- పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు:..
- వైఎస్ఆర్ సిపి మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్..





మదనపల్లి. అక్టోబర్ 24 రాయల్ జర్నలిజం: వైసీపీ ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులతో కలకళలాడిన సర్కారు బడులు నేడు కూటమి ప్రభుత్వ పాలనలో మసక బారుతున్నాయని మదనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ నిసార్ అహ్మద్ ఆగ్రహం చెందారు. గురువారం ఆయన కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ పాలనలో నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, ఐబీవైపు అడుగులు, సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చే సరికే ట్యాబుల పంపిణీ, విద్యాకానుక, రోజుకో మెనూ తో గోరుముద్ద%'% ఇలా పేద పిల్లల తలరాతలను మార్చే చదువులను అందించడానికి ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. నాడు నేడుతో కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడం జరిగిందని,డిజిటల్ క్లాస్ రూమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ అధ్వాన్నంగామారుతోందన్నారు. జగన్ హయాంలోని విద్యా పథకాలను ఒకొక్కటిగా రద్దు చేస్తూ వస్తున్నారన్నారు. పలుచోట్ల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపడం మానేస్తున్నారని, ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. జగన్ పాలనలో ప్రయివేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రవేశాలు అధికంగా జరిగాయని ఆయన గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనంలో రుచి, శుచీ మాయమవుతోందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు తూతూమంత్రం గా ఉండడం తో బోధన అస్తవ్యస్తమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు అరకొర నిధులును మాత్రమే ఈ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.

**విద్యా పథకాలు అందకపోవడంపై విద్యార్థుల్లో ఆందోళన...**

పిల్లలు, తల్లులను పచ్చిగా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని, అది తల్లికి వందనం కాదని పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రజలందరినీ వంచనకు గురి చేస్తోందన్నారు. నీకు పదిహేను, నీకు పదిహేను, నీకు పదిహేను .. ఇంట్లో ఒక్కో పిల్లాడిని చూపిస్తూ.. కూటమి ప్రభుత్వం రాగానే.. ఇలా అందరికీ రూ.15 వేలు చొప్పున ఎందరు పిల్లలు ఉంటే అంత మందికి కలిపి ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి ఇప్పటి వరకూ ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశించారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను కూటమి ప్రభుత్వం త్వరగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.కళాశాల ఫీజు,హాస్టల్, మెస్ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజులు కట్టాలని ఇప్పటికే కొన్ని కళాశాలలు విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. అదే ముఖ్యమంత్రిగా జగన్ ఉండి ఉంటే సక్రమంగా అమ్మఒడి అందేదని, క్వార్టర్ ముగియ గానే ఫీజు రీయంబర్స్ మెంట్ ,వసతి దీవెన, విద్యాదీవెన లకు డబ్బులును నేరుగా తల్లుల ఖాతాల్లో వేసేవారని అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు బాహాటంగానే చెప్పుకుంటున్నారన్నారు.

**విద్యార్థుల సంక్షేమం కోసం జగన్ పాలనలో...**

విద్యార్థుల సంక్షేమం కోసం జగన్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా పలు పథకాల లబ్ధి ని ఆయన వివరించారు.జగనన్న అమ్మఒడి పథకంలో 44,48,865 మందికి రూ.26,067.30 కోట్లను జమ చేశారు. జగనన్న వసతి దీవెనలో 25,17,245 మందికి రూ.4,275.76 కోట్లను అందించారు. జగనన్న విద్యా దీవెన పథకంలో 26,98,728 మందికి రూ. 12,609.68 కోట్లను అందించారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంలో 408 మందికి రూ.107.07 కోట్లను ఇచ్చారని తెలిపారు.

**చంద్రబాబు పెండింగ్ ఫీజు బకాయిలును క్లియర్ చేసిన జగన్ ప్రభుత్వం...**

2017-2018, 2018-2019 విద్యాసంవత్సరాలలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోని ఫీజు బకాయిలు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2019-2020 విద్యాసంవత్సరంలో విడుదల అయ్యాయన్నారు.అలాగే కుటుంభ వార్షికాదాయాన్ని కూడా అప్పటి టిడిపి ప్రభుత్వం రూ 1 లక్షగా నిర్ధారిస్తే, వీలైనంత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చాలనే సదుద్దేశ్యంతో జగన్ ప్రభుత్వం వార్షికాదాయం రూ 2.50 లక్షల వరకూ వున్నా లబ్ధి చేకూరేలా చేసిందన్నారు.ఈ నేపథ్యంలో వసతి దీవెన పథకం ద్వారా ఐటిఐ విద్యార్థులకు రూ 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ 15 వేలు,డిగ్రీ,ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యార్థులకు రూ 23 వేలు ప్రకారం అందించి విద్యార్థులకు జగన్ తోడ్పాటు అందించారన్నారు.

**తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ బడులను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నట్లుగా ఉంది...**

ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని పథకాల రద్దుతో పేద పిల్లల నాణ్యమైన విద్యకు గండికొడుతున్నారన్నారు. సీఎంగా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారని ఆరోపించారు. మీ ఇళ్లల్లో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలను కుంటారు కానీ, గవర్నమెంటు స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు? అని ప్రశ్నించారు.గవర్నమెంటు స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను వ్యతిరేకిస్తూ కోర్టులకు వెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేరని వైకాపా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ నిస్సార్ అహ్మద్ వివరించారు.

## మట్లవారిపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

**కిక్కిరించిపోయిన రాములవారి ఆలయ ప్రాంగణం**

**భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం**

**గ్రామపురవీధులలో సీతారాముల వారు ఊరేగింపు**



రామసముద్రం. అక్టోబర్ 24 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లె గ్రామంలో వెలసి ఉన్న రామాలయంలో ఉదయం స్వామివారి ఆలయ శుద్ధి పలురకాల పుష్పలతో స్వామివారిని అలంకరణ చేసి అభిషేకాలు,పూజలు,కైంకర్యములు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి అర్చకులు లోకనాథంస్వామి మల్లిఖార్జున స్వామి మణికంఠ స్వామి భాస్కర్ రెడ్డి వారిచే శ్రీ సీతారాముల కళ్యానోత్సవం కనులు పండువగా జరిపించడం జరిగింది.కళ్యానోత్సవం తిలకించడానికి మండల నల్లమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యానోత్సవం తిలకించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది.గ్రామ పెద్దలు గ్రామ స్థులుచే భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు.శ్రీ సీతారాముల స్వామి వారిని పుష్పల్లకిని విద్యుత్ దీపాలంకరణ చేసి బళ్లారి డ్రమ్స్ చెక్కభజనలతో బాన సంచా వేడుకలతో, స్వామివారిని పుష్పల్లకి ముందు రామ కీర్తనలతో పురవీధుల్లో ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వామి వారి ఊరేగింపును జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.



## ఇండియా , చైనా వివాదానికి తెర..

న్యూఢిల్లీ : రష్యాలోకి కజాన్ వేదికగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధ్యక్షతన బ్రిక్స్ దేశాల 16వ శిఖరాగ్ర సమావేశం అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు జరుగుతుంది.ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్రమోదీ హాజరయ్యారు. మూడు నెలల క్రితమే రష్యా వెళ్లిన ప్రధాని మోదీ.. అప్పుడు రష్యా-ఉక్రెయిన్ మధ్య సయోధ్యకు, శాంతికి మార్గం వేశారు. తాజా పర్యటనలో పుతిన్.. భారత్-చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తొలగించేలా.. ఇరు దేశాల మధ్య సంధి కుదిరేలా బ్రిక్స్ సదస్సును వేదికగా మార్చారు. ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యారు. దీంతో భారత్-చైనా చర్చలకు చొరవ చూపారు. దీంతో మోదీ-జిన్‌పింగ్ సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. భారత్, చైనా సంబంధాల మెరుగుల దిశగా కీలక పరిణామానికి పుతిన్ ప్రత్యేక చొరవ చూపారు. అక్టోబర్ 23న(బుధవారం) ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఐదేళ్ల తర్వాత మోదీ, జిన్‌పింగ్ భేటీ కావడం విశేషం. లద్దాఖ్ సమీపంలో గస్తీపై ఇరు దేశాల సైనిక, తదితర ఉన్నతాధికారుల స్థాయిలో కుదిరిన తాజా ఒప్పందాన్ని అధినేతలిద్దరూ స్వాగతించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా పలు అంశాలపై ప్రత్యేక ప్రతినిధుల నడుమ మరిన్ని ఉన్నతస్థాయి చర్చలు జరపాలని నిర్ణయించారు. సరిహద్దులో శాంతి, సుస్థిరత పరిరక్షణే ఇరు దేశాల ధ్యేయం కావాలని మోదీ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**50 నిమిషాలు చర్చలు..**

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధాని మోదీ మధ్య సుమారు 50 నిమిషాలపాటు ద్వైపాక్షి చర్చలు జరిగాయి. విభేదాలు, వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, శాంతి, సౌభ్రాతృత్వాలను దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలని జిన్ పింగ్‌కు భారత ప్రధాని మోదీ సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద దేశాలైన చైనా-భారత్ మధ్య సత్సంబంధాలు ఇరు దేశాల ప్రజలకే కాకుండా ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, సామరస్యాలకు కీలకమని తెలిపారు.

**చర్చల సారాశం ఎక్స్‌లో..**

జిన్‌పింగ్-మోదీ చర్చల అనంతరం.. ప్రధాని చర్చల సారాంశాన్ని ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఈ భేటీని రెండు దేశాల ప్రజలతోపాటు అంతర్జాతీయ సమాజం కూడా ఆసక్తిగా గమనిస్తోందని జిన్‌పింగ్ అభిప్రాయపడ్డారు. సమస్యలు, విభేదాల పరిష్కారానికి ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు ఇరు దేశాల మధ్య అన్నిస్థాయిలోనూ మరింత సమన్వయం, మరిన్ని చర్చలు అవసరం. పలుప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు, సమస్యలపైనా చర్చలు జరిగాయి' అని పేర్కొన్నారు. షాంఘై సహకార సంస్థకు 2025లో చైనా సారథ్యానికి పూర్తి మద్దతు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.

**సంసంబంధాల పునరుద్ధరణ..**


చైనా, భారత్ సైనికుల మధ్య 2020 నాటి గాల్వన లోయ ఘర్షణల అనంతరం ఇరు దేశాత సంబంధాలు బాగా క్షీణించాయి. ఈ నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నంతోపాటు సంత్సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా ఈ భేటీ జరిగిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ద్వైపాక్షిక అంశాలపై ఇరు దేశాధినేతలు లోతుగా సమీక్షించిన నేపథ్యంలో భారత్, చైనా మధ్య ప్రతినిధులు స్థాయి చర్చలు పునరుద్ధరిస్తాయని భావిస్తున్నారు. సరిహద్దు వివాదం మొదలుకుని విభేదాలపై ప్రత్యేక ప్రతినిధి స్థాయి చర్చలు జరిపేందుకు ఈ భేటి ముందడుగుగా భావించాలి. పరిస్థితులు సాధారణ స్థాయికి రావడానికి ఈ భేటీ తోడ్పడుతుందని ఆశిస్తున్నారు. శాంతి, సామరస్యం నెలకొనాలన్న అంశంపై ఇద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు భావిస్తున్నారు.

## వైభవంగా శ్రీ సీతా రామచంద్రస్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమము.....

**ఆలయం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమం**







రామసముద్రం,అక్టోబర్ 24 రాయల్ జర్నలిజం: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం, పెద్దకురప్పలి గ్రామ పంచాయతీ, తప్పసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో 23వ తేది బుధవారం నుండి 25వ తేది శుక్రవారం వరకు శ్రీ సీతారామచంద్రస్వామి, లక్ష్మణస్వామి, శ్రీ ఆంజనేయస్వామి వారి యొక్క విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమములు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యహావాచనం,కలశారాధన, మహా కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, మూర్తి హెూమం, గణపతి నవగ్రహ హెూమం, గోపుర దేవతా హెూమం, ధాన్యాదివాసం, మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి మరియు శుక్రవారం ఉదయం 8 గంటలకు కుంబోప కుంభారాధన, నేత్రోన్మిలన హెూమం,ప్రాణాది దశ వాయున్యాస హెూమం,ప్రాణ ప్రతిష్ట హెూమం,ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ట, పంచామృతాభిషేకం, అలంకారం, మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరుగును.కావున భక్తాదులందరూ విచ్చేసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తప్పసానిపల్లె,నారేపల్లె గ్రామ పెద్దలు గ్రామస్థులు కోరుతున్నారు.ఆలయం స్థల దాతలు విగ్రహాలు వితరణ రెడ్డి వారి బాబారెడ్డి, రెడ్డి వారి కాంతమ్మ వారి జ్ఞాపకార్థంగా వీరి కుమారులు రెడ్డి వారి భరత్ రెడ్డి,అరవింద్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి మరియు తప్పసాని పల్లె,నారేపల్లె గ్రామస్థులు భక్తులు వితరణ చేశారు.

## తల్లితో సహ జీవనం.. కుమార్తెతో ప్రేమాయణం

ఒంగోలు : ఓ మహిళతో సహ జీవనం చేస్తూ.. ఆమె కుమార్తెనూ లోబరుచుకుని అపహరించాడో కామాంధుడు. పోలీసుల కథనం మేరకు... ఒంగోలు సమీపంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ తన భర్తకు దూరంగా ఉంటోంది.పదో తరగతి చదువుతున్న కుమార్తెతో వేరుగా జీవిస్తోంది. టంగుటూరు మండలం పొందూరుకు చెందిన ఇండ్లా రాజు అనే వ్యక్తితో కొంతకాలంగా సహ జీవనం చేస్తోంది. ఈ క్రమంలో బాలికను రోజూ పాఠశాలకు తీసుకెళ్లి తీసుకొస్తుండేవాడు. తల్లితో సహ జీవనం చేస్తూ తండ్రి స్థానంలో ఉన్న అతను నైతికతను మరిచాడు.ప్రేమ పేరుతో బాలికకు మాయ మాటలు చెప్పాడు. రెండు రోజుల క్రితం ఇద్దరూ పాఠశాలకంటూ ఇంటి నుంచి బయటికెళ్లారు. సాయంత్రమైనా తిరిగి రాలేదు.

దీంతో బాలిక తల్లి ఒంగోలు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు.. బాలికతో పాటు నిందితుడు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి ఒంగోలు తీసుకొచ్చారు. రాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు.


## ఘోర రోడ్డు ప్రమాదం.. పెళ్లి రిసెప్షన్‌కు బయలుదేరి.. తిరిగిరాని లోకాలకు..



అమరావతి : శుభకార్యానికి బయలు దేరిన ఆ కుటుంబాలకు తీవ్ర విషాదం ఎదురైంది. పెళ్లి రిసెప్షన్ కు వెళ్తూ దారిలో యాక్సిడెంట్ అయి ముగ్గురు చనిపోయారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రాజా నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి కడపకు వస్తున్న ఆర్టీసీ ఏసీ బస్సు, కడప నుంచి పెళ్లి రిసెప్షన్ కోసం తిరుపతి వెళుతున్న ఇన్నోవా వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇన్నోవా వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు మృత్యువాతపడ్డారు. ఈ ప్రమాద సంఘటన ప్రాంతంలో ఒకరు చనిపోగా, ఆపస్మారక స్థితిలో ఉన్న వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ ఆసుపత్రిలో మరో ఇద్దరు కన్నుమూశారు. మరో నలుగురికి తీవ్రంగా గాయాలు కూడా అయ్యాయి.ఆర్టీసీ ఏసీ బస్సుం- ఇన్నోవా వాహనం ఎదురెదురుగా అతివేగంగా ఢీకొట్టుకున్నాయని అందుకే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని స్థానికులు అంటున్నారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఇద్దరికీ మాత్రమే గాయాలు అయ్యాయి. అయితే ఇన్నోవాలో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు చనిపోగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇన్నోవా వాహనం ముందు భాగమంతా పూర్తిగా ధ్వంసమైంది. వివాహ రిసెప్షన్ కు వెళుతున్న వారు ఆనందంగా గడపాల్సింది పోయి ముగ్గురు మృత్యువాత పడటంతో బంధువులంతా శోకసంద్రంలో మునిగిపోయారు.రోడ్డు ప్రమాదంతో చనిపోయిన వారిని కర్నూలు జిల్లాకు చెందిన కుటుంబంగా పోలీసులు గుర్తిం చారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న రైల్వేకో డూరు పోలీసులు మృతుల వివరాలు సేకరించి వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. వాహనాలలో ప్రయాణించేవారు ముఖ్యంగా దూర ప్రయాణాలు చేసేవారు వాహనాలను అతివేగంగా నడపడం మానివేయాలని పోలీసులు సూచిస్తున్నారు. అతివేగం కారణంగానే మూడు నిండు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని అంటున్నారు

## మహారాష్ట్రలో అధికారం వారిదే.. తేల్చిన ఆర్ఎస్ఎస్ సర్వే..





న్యూఢిల్లీ : దేశంలో మరో నెల రోజుల్లో మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడనున్నాయి. రెండు అసెంబ్లీ పదవీకాలం త్వరలో పూర్తికానుండడంతో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.నామినేషన్లు స్వీకరిస్తోంది. వీటిటోపాటు దేశంలో 40 అసెంబ్లీ స్థానాలకు, రెండు లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనుంది. రెండు రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. జార?ండ్‌లో అధికార జేఎంఎం, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తున్నాయి. బీజేపీ ఒంటరిగా బరిలో దిగుతోంది. ఇక మహారాష్ట్రలో బీజేపీ-శివసేన చీలికవర్గం, ఎన్‌సీపీ చీలివర్గం కలిసి మహాయుతి కూటమిగా పోటీ చేస్తున్నాయి. మరోవైపు ఎన్‌సీపీ శరద్‌పవార్ వర్గం, కాంగ్రెస్, శివసేన ఉద్ధవ్ థాక్రే వర్గం పొత్తుకు ప్రయత్నిస్తున్నాయి. చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఉద్ధవ్ వర్గం బీజేపీతో కలిసిపోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎన్నిలకనామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. మహాయుతి కూటమికి చెందిన మూడు పార్టీలు ఇప్పటికే అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేశాయి. మరోవైపు ఉద్ధవ్ వర్గం 65 మంది అభ్యర్థులతో కూడిన జాబితా విడుదల చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో అధికారం ఎవరిది అని తెలుసుకునేందుకు ఆర్ఎస్ఎస్ అంతర్గత సర్వే నిర్వహించింది.

**అధికారం కూటమిదే..**

మహారాష్ట్రలో మహాయుతి కూటమి ఘన విజయం సాధిస్తుందని ఆర్ఎస్ఎస్ అంచనా వేసింది. లోక్‌సభ ఎన్నికల్లో మహరాష్ట్రలో బీజేపీ కూటమికి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయి. కానీ, నాటి వ్యతిరేకత ప్రస్తుతం లేదని ఆర్ఎస్ఎస్ భావిస్తోంది. ఈసారి ఎన్నికల్లో మహాయుతి కూటమి 160 సీట్లు సాధిస్తుందని అంచానా వేసింది. 288 స్థానాలు ఉన్న అసెంబ్లీలో మహాయుతి కూటమి స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని అంతర్గత సర్వే ద్వారా అంచనాకు వచ్చింది. అక్టోబర్ 2వ వారంలో ఈ సర్వే నిర్వహించింది.

**బీజేపీ వైపు ఉద్ధవ్ చూపు**

ఇదిలా ఉంటే.. మహా రాష్ట్రలో బీజేపీ కూటమి వైపు ఉద్ధవ్‌థాక్రే నేతృత్వంలోని శివసేన కూడా చూస్తోందని తెలుస్తోంది. ఎన్‌సీపీ, కాంగ్రెస్ హిందూ వ్యతిరేక పార్టీలు కాకపోయినా, ముస్లిం అనుకూల పార్టీలు. శివసేన పూర్తిగా హిందుత్వ పార్టీ. హిందుత్వమే లక్ష్యంగా బాల్‌థాక్రే ఈ పార్టీని ప్రారంభించారు. చాలాకాలం ఎన్నికలకు దూరంగా ఉన్నా.. మహారాష్ట్ర రాజకీయాలను నిర్ధేశించారు. ఆయన మరణం తర్వాత శివసేన ప్రత్యక్ష ఎన్నికల్లోకి దిగుతోంది. ఉద్ధవ్ థాక్రే సీఎం పదవి కోసం బీజేపీని కాదని, కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. కానీ, ఈ కూటమి ప్రభుత్వం ఏడాదికే కూలిపోయింది. ఏక్‌నాథ్‌షిండే శివసేనను చీల్చి బీజేపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. మరాఠాలు శివసేన, కాంగ్రెస్ పొత్తును అంగీకరించరనే భావనలో ఉద్ధవ్ థాక్రే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఎన్నికల్లో మహాయుతి కూటమితో కలిపి పనిచేయాలని చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల తర్వాత అయినా కలిసే అవకాశం ఉందని సమాచారం.

**పార్టీల వారీగా సీట్లు..**

ఇక ఆర్ఎస్ఎస్ సర్వే ప్రకారం.. బీజేపీ 90 నుంచి 95 సీట్లు, షిడే శివసేన 40 నుంచి 50 సీట్లు, అజిత్‌పవార్ ఎన్‌సీపీ 25 నుంచి 30 సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లకే పరిమితమైంది. యూపీ, రాజస్థాన్, బెంగాల్‌తోపాటు మహారాష్ట్రలో భారీగా స్థానాలు కోల్పోయింది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సాధించలేదు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తేదీ ఇదే..




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు త్వరలో వెలువడనున్న మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.ఈ మేరకు ప్రభుత్వం కూడా నోటిఫికేషన్ త్వరలో జారీకి ఏర్పాట్లు చేస్తుంది. అందిన సమాచారం మేరకు నవంబరు మొదటి వారంలో మెగా డీఎస్సీ ఉద్యోగ ప్రకటన వచ్చే అవకాశం ఉంది. న్యాయ వివాదాలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వాలని విద్యాశాఖ కూడా యోచిస్తోంది. ఈ మేరకు కసరత్తులు చేస్తుంది. ఈ డీఎస్సీ ప్రకటన ద్వారా మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయనున్నారు. ఇటీవల జరిగిన 'టెట్' పరీక్షల ఫలితాలు నవంబరు 2న విడుదలవనున్నాయి. విభాగాల వారీగా చూస్తూ.. సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) పోస్టులు 6,371, స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ) పోస్టులు 7725, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) పోస్టులు 1781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) పోస్టులు 286, ప్రిన్సిపల్ పోస్టులు 52, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు (పీఈటీ) 132 వరకు ఉన్నాయి.ఏపీ టెట్ జులై-2024 పరీక్షలకు సంబంధించిన రెస్పాన్స్ షీట్లు, ప్రాథమిక ఆన్సర్ కీలు అన్నింటినీ విద్యాశాక విడుదల చేసింది. ఈ మేరకు అక్టోబర్ 3 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించిన అన్ని పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లను సెషన్ల వారీగా పాఠశాల విద్యాశాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. పేపర్ 2ఎ సోషల్ స్టడీస్ పరీక్ష ఆన్సర్ 'కీ'పై అభ్యంతరాలను అక్టోబర్ 25లోపు దాఖలు ఆన్‌లైన్‌లో దాఖలు తెలియచేయాలని సూచించింది. కాగా టెట్ జులై సెషన్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,68,661 మంది అంటే 86.28 శాతం మంది హాజరయ్యారు. మొత్తం 17 రోజల పాటు రోజుకు రెండు విడతలుగా ఈ పరీక్షలు జరిగాయి. టెట్ తుది ఆన్సర్ 'కీ' అక్టోబర్ 27న విడుదల కానుంది. ఇక టెట్ ఫలితాలు నవంబర్ 2న ప్రకటిస్తారు.మరోవైపు మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు కూటమి సర్కార్ రాష్ట్రంలోని నిరుపేద అభ్యర్థులకు బంపరాఫర్ ప్రకటించింది. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనుంది. ఈ మేరకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. రేపటి (అక్టోబర్ 25)తో దరఖాస్తు గడువు ముగుస్తుంది. రాత పరీక్ష, టెట్ మార్కుల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత బోధన, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతోపాటు మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తారు. ఆయా జిల్లాల్లో మూడు నెలల పాటు తరగతులు నిర్వహించనున్నారు.

# బుల్లెట్ రైలు కోసం భారీ వంతెన.. 60 మీటర్ల పొడవైన స్టీల్ బ్రిడ్జి!

న్యూఢిల్లీ : ముంబై అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టులో భాగంగా వడోదరలో 60 మీటర్ల పొడవైన స్టీల్ బ్రిడ్జిని నిర్మించారు. బజ్వా, ఛాయాపురి మార్గంలో ఈ స్టీల్ బ్రిడ్జ్ ఏర్పాటు చేశారు.ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌లో మొత్తం 28 స్టీల్ బ్రిడ్జులు ప్లాన్ చేశారు. ఈ నిర్మాణం ఐదవది. ఈ వంతెన పొడవు 60 మీటర్లు, ఎత్తు 12.5 మీటర్లు, వెడల్పు 14.7 మీటర్లు, బరువు 645 మెట్రిక్ టన్నులు. ఇది కచ్ జిల్లాలోని బచావు నగరంలో తయారు చేశారు. తరువాత వడోదరకు రవాణా చేయబడి అక్కడ అమర్చారు. జపాన్ ఇంజనీర్ల సహాయంతో ఈ ప్రాజెక్ట్ జరిగింది. ఈ తరహా రెడీమేడ్ స్టీల్ బ్రిడ్జిని భారత్‌లో తయారు చేయడం ఇదే తొలిసారి.కొన్ని నెలల క్రితం వడోదరలో కేవలం 24 గంటల్లో 130 మీటర్ల పొడవైన ఉక్కు వంతెనను అసెంబుల్ చేశారు. ఉక్కు వంతెనను మహారాష్ట్రలోని వార్ధాలో తయారు చేసి, వడోదరలోని నిర్దేశిత ప్రదేశానికి తరలించి అక్కడ ఏర్పాటు చేశారు. సూరత్‌లోని ఈ రకమైన మొదటి ఉక్కు వంతెనను 1953లో నిర్మించారు. వడోదర-అహ్మదాబాద్ రైలు మార్గంలో రెండవ ఉక్కు వంతెనను నిర్మించారు.అహ్మదాబాద్, ముంబై మధ్య ఈ హైస్పీడ్ రైలు మార్గంలో బుల్లెట్ రైలు గంటకు 320 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ముంబై నుండి అహ్మదాబాద్ చేరుకోవడానికి కేవలం 2 నుండి 2.5 గంటల సమయం పడుతుంది. 2027 నాటికి మొదటి బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. భారతదేశంలో కొనసాగుతున్న ఈ ట్రయల్ అనుభవం సమీప భవిష్యత్తులో బుల్లెట్ రైలు ప్రాజెక్టులను సజావుగా నడపడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

# హిజ్బుల్లా నేతలను బాంబులు, బుల్లెట్లతో కాకుండా చాలా తెలివిగా చంపిన ఇజ్రాయెల్..!


న్యూఢిల్లీ : గత ఏడాది కాలంగా గాజా స్ట్రిప్‌లో హమాస్ ఉగ్రవాదులతో పోరాడుతున్న ఇజ్రాయెల్.. లెబనాన్‌లోని హిజ్బుల్లా నేతలను హతమార్చేందుకు సరికొత్త టెక్నిక్‌ను ఉపయోగించడం ప్రారంభించింది.హిజ్బుల్లా సురక్షితం అని భావించిన రెండు ప్రదేశాలలో %×ణఖీ% మెరుపు దాడి చేసి విజయం సాధించింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ నుండి తప్పించుకోవడానికి నిర్మించిన సొరంగాలలో ఉగ్రవాదులు తమను తాము సురక్షితంగా భావించారు. కానీ ఇప్పుడు ఇజ్రాయెల్ దానికి కూడా ఒక పరిష్కారాన్ని కనుగొంది. మొదట, హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా, ఆ తర్వాత అతని వారసుడు హాషీమ్ సఫీయుద్దీన్‌లను ఇజ్రాయెల్ ఇదే పద్ధతిలో చంపింది.ఇజ్రాయెల్ సెప్టెంబర్ 27న హిజ్బుల్లా సెక్రటరీ జనరల్ హసన్ నస్రల్లాను హతమార్చింది, ఆ తర్వాత అక్టోబర్ 10వ తేదీన బీరూట్‌లోని దక్షిణ శివార్లలోని అల్-మరిజా ప్రాంతంలో వైమానిక దాడి చేసి, హిజ్బుల్లా కౌన్సిల్ అధిపతి హాషీమ్ సఫీయుద్దీన్‌ను హతమార్చింది. టెల్ అవీవ్ రెండు రోజుల క్రితం అతని మరణాన్ని ప్రకటించినప్పటికీ, హిజ్బుల్లా బుధవారం అధికారికంగా వార్తలను ధృవీకరించింది.ఉగ్రవాదుల అంతానికి ఇజ్రాయెల్ కొత్త టెక్నాలజీని అవలంబించింది. హాషీమ్ సఫీయుద్దీన్ మరణం గురించి కొత్త సమాచారం వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ చేసిన ప్రత్యక్ష వైమానిక దాడులలో సఫీయుద్దీన్ చనిపోలేదని, అతను అల్-మజీరాలోని భవనం కింద ఉన్న సొరంగంలో ఉన్నాడని పేర్కొంది. %×ణఖీ% జరిపిన బాంబు దాడిలో భవనం కుప్పకూలింది. ఆ సమయంలో అతనితో పాటు శిక్షణ పొందిన 7 మంది సాయుధ వ్యక్తులు అక్కడ ఉన్నారు. ఈ దాడి తర్వాత సఫీయుద్దీన్ మూడు రోజుల పాటు సజీవంగా ఉన్నాడని, అయితే ఆ తర్వాత అతను, హిజ్బుల్లాకు చెందిన మరో ఏడుగురు శిక్షణ పొందిన సాయుధ సభ్యులు ఊపిరాడక మరణించారని వర్గాలు తెలిపాయి.హిజ్బుల్లా తన అన్ని భూగర్భ ఆశ్రయాల్లో ఆక్సిజన్‌ను నిల్వ చేసింది. అవి భూమికి చాలా దిగువన ఉన్నందున, ఇక్కడ ఆక్సిజన్ అందకపోవడంతో ఈ ఏర్పాట్లు చేసింది. టువంటి పరిస్థితిలో, ఇక్కడ ఉన్న ప్రజలను సజీవంగా ఉంచడానికి, ఈ లోపాన్ని కృత్రిమ ఆక్సిజన్‌తో నింపారు. దాడి తర్వాత, ఈ ఇజ్రాయెల్ దళం ఆ స్థలంపై నిఘా ఉంచింది. హిజ్బుల్లాకు చెందిన ఏ అత్యవసర బృందాన్ని అక్కడికి చేరుకోవడానికి అనుమతించలేదు. ఇజ్రాయెల్ బాంబు దాడి కారణంగా హాషీమ్ సఫీయుద్దీన్ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ జరగలేదని



హిజ్బుల్లా అధికారి ధృవీకరించారు. హిజ్బుల్లా లక్ష్యంగా చేసుకున్న అండర్‌గ్రౌండ్ హెడ్‌క్వార్టర్స్‌ను చేరుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసింది. అయితే ప్రతిసారీ ఇజ్రాయెల్ రెస్క్యూ ప్రయత్నాన్ని అడ్డుకోవడానికి తిరిగి వచ్చింది. దీని కారణంగా, భవనం కూలిపోవడంతో భూమి కింద సమాధి అయిన హాషీమ్ సఫీయుద్దీన్, అతని సహచరులను రక్షించలేకపోయారు.ఇక హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లాను కూడా ఇజ్రాయెల్ ఇదే పద్ధతిలో చంపింది. ఎందుకంటే అతని మృతదేహాన్ని కనుగొన్న పారామెడిక్స్‌లో ఒకరు అతను ఊపిరాడక చనిపోయారని, అతని శరీరంపై ఎలాంటి గాయాలు లేవని చెప్పారు. గత సెప్టెంబరు నుండి, ఇజ్రాయెల్ లెబనాన్‌లోని వివిధ ప్రాంతాలపై, ముఖ్యంగా బీరుట్‌లోని దక్షిణ శివారు ప్రాంతాలపై (ఉగ్రవాదులకు బలమైన కోట), అలాగే దక్షిణ, బెకా (తూర్పు)పై దాడులను తీవ్రతరం చేసింది.ఇజ్రాయెల్ అనేక హత్యలు చేయడం ద్వారా హిజ్బుల్లాకు పెద్ద దెబ్బ తగిలింది. వాటిలో ముఖ్యమైనది నస్రల్లా హత్య. ఇది కాకుండా, పార్టీ దక్షిణ ఫ్రంట్ నాయకుడు అలీ కరాకి సెప్టెంబర్ 23న లక్ష్యంగా చేసుకున్నారు. %×ణఖీ% జూలై 30న జరిగిన లక్ష్య దాడిలో హిజ్బుల్లా వ్యవస్థాపక తరంలో ఒకరిగా, దాని ప్రముఖ సైనిక నాయకులలో ఒకరిగా భావించే ఫాద్ షుక్ర్‌ను కూడా చంపింది.హాషీమ్ సఫీయుద్దీన్ హిజ్బుల్లాలో మొదటి ర్యాంక్ నాయకుడు.ప్రస్తుతం పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధిపతి. అతను నస్రల్లా బంధువు. అంతేకాదు అతని కంటే చాలా తీవ్రమైనవాడు. అతను హిజ్బుల్లా, ఇరాన్ మధ్య ఒక ముఖ్యమైన లింక్ కూడా. ఎందుకంటే అతని కుమారుడు రెజా మాజీ రివల్యూషనరీ గార్డ్ జనరల్ ఖాసిం సులేమానీ కుమార్తె జైనాబ్‌ను వివాహం చేసుకున్నాడు. అతని సోదరుడు అబ్దుల్లా విషయానికి వస్తే, అతను టెహ్రాన్‌లో హిజ్బుల్లా ప్రతినిధి. 2017 ప్రారంభంలో, వాషింగ్టన్ హాషీమ్‌ను ఉగ్రవాద జాబితాలో చేర్చింది.

# 700 మంది ఏకకాలం దాడి.. లెక్క తేలని 120 కిలోల బంగారం స్వాధీనం..!

న్యూఢిల్లీ : కేరళ రాష్ట్రంలో జీఎస్టీ విభాగం పెద్ద ఎత్తున సోదాలు నిర్వహించింది. ఆ రాష్ట్రంలో జీఎస్టీ నిర్వహించిన అతిపెద్ద రైడ్ త్రిసూర్‌లో కొనసాగింది. త్రిసూర్ నగరంలో అక్టోబర్ 23వ తేదీ మధ్యాహ్నం ప్రారంభమైన ఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం తనిఖీలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.నగరంలోని బంగారం తయారీ కేంద్రాలు, దుకాణాలు, నగల దుకాణాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇక ఇప్పటి వరకు 120 కిలోలకు పైగా లెక్కలోకి రాని బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఐదేళ్లుగా జీఎస్టీ ఎగవేత జరిగినట్లు గుర్తించామని జీఎస్టీ ఇంటెలిజెన్స్ డిప్యూటీ కమిషనర్ దినేష్ కుమార్ తెలిపారు.త్రిసూర్ నగరంలో తనిఖీలు నిర్వహించేందుకు 74 కేంద్రాల్లో 700 మంది అధికారులను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో అతిపెద్ద జీఎస్టీ ఆపరేషన్ పేరు 'టోర్రే డెల్ ఓరో'. టోర్రే డెల్ ఓరో అనేది స్పెయిన్‌లోని చారిత్రక గోల్డెన్ టవర్ పేరు. బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన తనిఖీలు అర్ధరాత్రి వరకు కొనసాగి గురువారం కూడా కొనసాగాయి. జ్యువెలరీ షాపు యజమానుల ఇళ్లపైనా దాడులు చేశారు.రాష్ట్ర



జీఎస్టీ స్పెషల్ కమిషనర్ రన్ ఇబ్రహీన్ నేతృత్వంలో తనిఖీలు కొనసాగాయి. ఆహ్లాద యాత్ర, ఆలయ దర్శనం, జీఎస్టీ శిక్షణ తదితర కారణాలతో రాష్ట్రంలోని దాదాపు 700 మంది అధికారులను త్రిసూర్‌కు తీసుకొచ్చి ఈ భారీ రైడ్ నిర్వహించారు. ప్రధానంగా నగరంలోని హోల్ సేల్ వ్యాపార కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని తనిఖీలు చేపట్టారు.

# ఎస్‌బీఐ ఖాతాదారులకు శుభవార్త.. ఆ లోన్స్‌పై వడ్డీ రేటు తగ్గింపు




అమరావతి : భారతదేశపు అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఒక నెల కాల వ్యవధిలో నిధుల ఆధారిత రుణ రేటుకు సంబంధించిన వ్యయంపై 25 బేసిస్ పాయింట్లు తగ్గింపును ప్రకటించింది.దీంతో ఎస్‌బీఐ రుణాలైన వ్యక్తిగత రుణాలు, కారు రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ లోన్‌ల వంటి స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రేటు గణనీయంగా తగ్గుతుంది. ఎస్‌బీఐ వెబ్‌సైట్ ప్రకారం అక్టోబర్ 15, 2024 నుంచి ఒక నెల ఎంసీఎల్ఆర్ 8.45 శాతం నుంచి 8.20 శాతానికి తగ్గించబడింది. అయితే ఇతర పదవీకాలాలపై ఎంసీఎల్ఆర్ అలాగే ఉంటుంది.ఎంసీఎల్ రేటు ఓవర్‌నైట్‌కు 8.2 శాతం, మూడు నెలల కాలవ్యవధికి 8.50 శాతం, ఆరు నెలలకు 8.85 శాతం, బెంచ్‌మార్క్ ఒక సంవత్సరం కాలవ్యవధికి 8.95 శాతం, రెండేళ్లకు 9.05 శాతం, మూడేళ్లకు 9.10 శాతం. సెప్టెంబర్‌లో భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన 3 నెలల ఎంసీఎల్ఆర్‌ను తగ్గించిన వారాల తర్వాత ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2024 లేదా ఫిబ్రవరి 2025 నుండి భారతదేశంలో రేట్ కట్ సైకిల్‌ను ప్రారంభించనుంది.ఇప్పటి వరకు డిసెంబర్ 2024 నుండి రేటు తగ్గింపులు ప్రారంభమవుతాయని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. అయితే సెప్టెంబరులో తాజా సీపీఐ ద్రవ్యోల్బణం తొమ్మిది నెలల గరిష్ట స్థాయి 5.49 రేటు తగ్గింపు సమయంపై ఆర్థికవేత్తలు తమ అభిప్రాయాలను పునఃసమీక్షించాల్సి వచ్చింది. ప్రస్తుతం భారత్ బెంచ్ మార్క్ రెపో రేటు 6.5 శాతంగా ఉంది. ఎంసీఎల్ఆర్ లేదా మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు, బ్యాంకులు సాధారణంగా కస్టమర్‌లకు రుణం ఇవ్వలేని కనీస వడ్డీ రేటు వంటివి రుణగ్రహీతలు రుణాలపై ఎంత వడ్డీని చెల్లించాలో నిర్ణయిస్తాయి. ఎంసీఎల్ఆర్ తగ్గినప్పుడు రుణ వడ్డీ రేట్లు కూడా తగ్గుతాయి.

# టాటా టీ కీలక నిర్ణయం.. పెరగనున్న ధరలు!




అమరావతి :అక్టోబర్ చివరి వారం ప్రారంభమైంది. మరికొద్ది రోజుల్లో శీతాకాలం ప్రారంభం కానుంది. ఈ సీజన్‌లో టీ వినియోగం కూడా ఎక్కువగా కనిపిస్తుంది. అయితే ఈ చలికాలంలో టీ సిప్ చేయడం కోసం మీరు ఎక్కువ ఖర్చు చేయాల్సి రావచ్చు.దేశంలోని అతిపెద్ద టీ కంపెనీల్లో ఒకటైన టాటా టీ ధరలను పెంచబోతోంది. దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న టీ టాటా టీ. ఇది దేశంలోని పురాతన టీ కంపెనీలలో ఒకటి. టాటా టీ కంపెనీ ఎలాంటి ప్లాన్‌ని రూపొందిస్తోందో తెలుసుకుందాం.

**టాటా టి ధర పెరుగుతుంది**


రాబోయే కొద్ది నెలల్లో టాటా టీ తన బ్రాండ్ పోర్ట్‌ఫోలియో అంతటా ధరలను పెంచనుంది. ఇన్‌పుట్ కాస్ట్ ధరల పెరుగుదలతో నష్టపోయిన కంపెనీ లాభాల మార్జిన్‌లను విస్తరించాలని చూస్తోంది. పట్టణ ప్రాంతాల్లో వరదలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మందగమనం, సాధారణ మాంద్యం వంటి కారణాల వల్ల దెబ్బతిన్న మొత్తం వాల్యూమ్‌లను వృద్ధి చేయవచ్చని మాతృ సంస్థ టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ అంచనా వేస్తున్నట్లు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్, మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ ఎ డిసౌజా తెలిపారు. వృద్ధి జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆదాయం 11 శాతం పెరిగినప్పటికీ లాభంలో 1 శాతం పెరుగుదలను నమోదు చేసిన కంపెనీ, సరఫరా అంతరాయాల కారణంగా ఈ ఏడాది టీ ధరలు 25 శాతానికి పైగా పెరిగాయని భావిస్తోంది.

**టాటా వాటా 28 శాతం:**దేశంలోని టీ రిటైల్ మార్కెట్‌లో టాటా టీ దాదాపు 28 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఈ విభాగంలో హిందుస్థాన్ యూనిలీవర్‌తో పోటీపడుతోంది. తేయాకు ధరల పెరుగుదల గురించి డిసౌజా మాట్లాడుతూ.. టీ మొత్తం ఉత్పత్తి 20 శాతం తగ్గిందని, ఎగుమతులు కూడా పెరిగాయని చెప్పారు. అదనంగా టీ బోర్డు సాధారణ డిసెంబర్‌లో కాకుండా నవంబర్ చివరిలో తేయాకు ఆకులను కోయడం నిలిపివేయాలని నిర్ణయించింది. ఇది సరఫరాపై మరింత ప్రభావం చూపుతుంది.

**టాటా కన్స్యూమర్ షేర్లు పెరిగాయి:**టాటా వినియోగదారుల షేర్లు బుధవారం పెరిగాయి. డేటా ప్రకారం, టాటా కన్స్యూమర్ షేర్లు బిఎస్ఇలో 1.71 శాతం పెరుగుదలతో రూ.1014.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సెషన్ ప్రకారం, టాటా కన్స్యూమర్ షేర్లు ఇంట్రా-డేలో రూ.1016.85 గరిష్ట స్థాయిని తాకాయి. మార్చి 7, 2024న కంపెనీ షేరు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,254.36ను తాకింది. గతేడాది అక్టోబర్ 26న కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.861.39కి చేరాయి. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,00,409.62 కోట్లుగా ఉంది.

# దేశంలో డిజిటల్ చెల్లింపుల దూకుడు..మూడేళ్లలో ఎంత పెరిగాయంటే..?

అమరావతి : గతంలో బయటకు వెళితే జేబులో డబ్బులు పెట్టుకుని వెళ్లేవారు. అత్యవసర సమయంలో ఉపయోగించుకునేందుకు ఏటీఎం కార్డును ఉంచుకునేవారు. కానీ ఇప్పుడు కేవలం స్మార్ట్ ఫోన్ జేబులో ఉంటే చాలు అన్ని పనులూ చక్కబెట్టవచ్చు.బ్యాంకు ఖాతాలో డబ్బులుంటే అన్ని రకాల షాపింగ్‌లు చేయవచ్చు. పేదవారి నుంచి సంపన్నుల వరకూ తమ పరిధిలో డిజిటల్ లావాదేవీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో గత మూడేళ్లలో డిజిటల్ చెల్లింపులు దాదాపు రెట్టింపు అయ్యాయని ఆర్ బీఐ నివేదిక చెబుతోంది. దేశంలో జరుగుతున్న డిజిటల్ చెల్లింపులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధ్యయనం చేసింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపులు అత్యంగా వేగంగా పెరిగాయని వెల్లడించింది. ఆర్బీఐ నివేదిక ప్రకారం.. గడిచిన మూడేళ్లలో డిజిటల్ చెల్లింపులు రెట్టింపు అయ్యాయి. అయితే నగదు చెల్లింపులు ఇప్పటికీ 60 శాతం ఉండడం విశేషం.2021 మార్చి ముగింపు నాటికి 14 నుంచి 19 శాతంగా ఉన్న డిజిటల్ చెల్లింపులు 2024 మార్చి నాటికి దాదాపు 40 నుంచి 48 శాతానికి చేరాయి. అంటే దాదాపు మూడేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. ఆర్బీఐ కరెన్సీ మేనేజ్ మెంట్ విభ్గాగానికి చెందిన ప్రదీప్ భుయాన్ తెలిపిన వివరాల ప్రకారం.. 2021 జనవరి %-% మార్చి మధ్య కాలంలో ప్రైవేటు వినియోగంలో నగదు చెల్లింపుల వాటా 81 నుంచి 86 శాతం నమోదైంది. అదే 2024 లో అదే సమయానికి 52 నుంచి 60 శాతానికి పడిపోయింది. ఫిజికల్, డిజిటల్ చెల్లింపు రీతులను అధ్యయనం చేసే క్యాష్ యూసేజ్ ఇండికేటర్ (సీయూఐ) (నగదు వినియోగ సూచిక) ద్వారా ఈ విషయాన్ని అధ్యయనం చేశారు.



దీని ద్వారా 2011 నుంచి 2024 వరకూ ప్రజల ఖర్చు వివరాలను పరిశీలించారు.కేంద్రప్రభుత్వం 2016లో 500, 1000 రూపాయల నోట్లను రద్దు చేసింది. ఆ సమయంలో యూపీఐ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆర్థిక లావాదేవీలకు ఇబ్బంది కలగకుండా ఈ చర్యలు తీసుకుంది. అయితే 2020లో కోవిడ్ సమయంలో డిజిటల్ లావాదేవీలు ఊపందుకున్నాయి. వ్యక్తి నుంచి వ్యాపారికి (పీటుఎం) జరిగే లావాదేవీలలో యూపీఐ వాటా 2020-21లో 33 శాతం ఉండేది. అది 2023-24 నాటికి 69 శాతానికి గణనీయంగా పెరిగిపోయింది. సాధారణంగా నగదు చెల్లింపులు జరిగినప్పుడు చిల్లర సమస్య ఎక్కువగా ఉంటుంది. ఆ విషయంలో వ్యాపారస్తుడు, కొనుగోలుదారుడి మధ్య వాగ్వాదాలు కూడా జరిగేవి. డిజిటల్ పేమెంట్ విషయంలో ఆ ఇబ్బంది ఉండదు. డబ్బులను ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్ చేయడం చాలా సులువుగా ఉంటుంది. దీంతో ఎక్కువ మంది ఈ విధానాన్నే అనుసరిస్తున్నారు.

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన గౌరవం.. ఏంటో తెలుసా?

నంద్యాల: పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరికి అరుదైన గౌరవం దక్కింది. భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్య సమితి సమావేశాలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భారత ప్రభుత్వం ఎంపిక చేసింది.నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి ఈ అరుదైన అవకాశం దక్కడంతో బైరెడ్డి అభిమానులు, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వచ్చే నవంబర్ నెలలో 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలు అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో జరగనున్నాయి. ఐక్యరాజ్య సమితి సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా మాట్లాడేందుకు అవకాశం కల్పించింది కేంద్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్‌లకు ఎంపీ శబరి



ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ గర్వించేలా, భారతదేశానికి మంచి పేరు తెచ్చేలా అంతర్జాతీయ వేదిక పై మన సత్తా చాటుతానని అమె ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. భారత దేశ కీర్తి ఇనుమడింపజేస్తానన్నారు శబరి.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# వైద్య సిబ్బంది జవాబుదారీతనం, అంకితభావంతో పనిచేయాలి

- జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతాం
- వైద్యుల సేవలోపం కారణంగా ఎటువంటి మరణం సంభవించకూడదు
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రూ.4 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు అందించేందుకు చర్యలు
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమీక్ష



ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 24 : ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించే దిశగా తీరదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వైద్య సిబ్బంది కూడా అదే స్థాయిలో జవాబుదారీతనం, అంకితభావంతో వైద్య సేవలందించేలా పనిచేయాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ వైద్యాధికారులను ఆదేశిం చారు. స్థానిక జిల్లా కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఆసుపత్రి వైద్యాధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అత్యవసర పరిస్థితిలో రోగులు వస్తుంటారని, వారికి వెంటనే చికిత్స అందేలా వైద్య సిబ్బంది పనిచేయాల న్నారు. వైద్య సేవల లోపం కారణంగా ఎటువం టి మరణం సంబవించకుండా డాక్టర్లు బాధ్యతాయుతంగా, జవాబుదా రీతనంతో పనిచేయాలన్నారు. సామాన్య ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ముఖ్యమంత్రి ఆశయాల మేరకు వైద్యసిబ్బంది ప్రజలకు అంకితభావంతో సేవలందించాలన్నారు. ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి , వైద్య సిబ్బంది కొరత, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటుపై తాను దృష్టి సారించానని, ఇప్పటికే నాలుగుకోట్ల రూపాయలతో ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నానన్నారు.

ఇంకా అవసరమైతే సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉ న్నానని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టానన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఒక్క పేదవాడు తనకు వైద్య సేవలు అందలేదని ఫిర్యాదు చేయకుండా వైద్యాధికారులు తమ వృత్తికి వన్నె తెచ్చే రీతిలో రోగులకు సేవలందించాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం ద్వారా ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాన సమస్యలైన వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవా లని, అత్యవసర వైద్య విభాగాలలో సిబ్బందిని డెప్యూటేషన్ పై నియమించాలని అధికారులను ఆదేశించారు. వైద్య చికిత్సకు అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులను రోగుల సౌకర్యాలు, ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించడం జరుగుతుం దన్నారు. ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకులకు వెయిటింగ్ హాల్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించే బ్లడ్ బ్యాంకు నుండి బ్లడ్ యూనిట్లు ఉచితంగా అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో, ఆవరణలో, టాయిలెట్ లలో పూర్తిస్థాయిలో పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృ ష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు ప్రజాప్రతిని ధులుగా తాము పూర్తి సహకారం అందిస్తామని, ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపొందించే కార్యక్రమంలో భాగంగా 125 ఆధునిక బెడ్స్ అందించేందుకు చర్యలు తీసుకు న్నామన్నారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిని అధికారులు, వైద్య సిబ్బంది సమిష్టి కృషితో పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించేలా ప్రజాప్రతినిధులు సహకారం అందిస్తామని, అదే సమయంలో రోగులకు సక్రమంగా వైద్య సేవలందించడంలో వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాల న్నారు. సమావేశంలో ఇంచార్జి డిఎంహెచ్ఓ డా. నాగేశ్వరరావు, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. బి. పాల్ సతీష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సిహెచ్. సుధాకర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం. శశిధర్, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లపై వేధింపులు ఆపాలి

కాకినాడ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 24 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు మానుకోవాలని యూనియన్ కోరింది. ఇటీవల కరప మండలం పెనుగుదురు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ను రాజకీయ వేధింపుల వల్ల ఆమె ఆత్మహత్యాయత్నం పాల్పడిన నేపథ్యంలో యూనియన్ సభ్యులు గురువారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముందుగా జేసీకి తర్వాత తర్వాత డ్వామా పీడీ ఏ వెంకటలక్ష్మిలకు వినతి పత్రాన్ని అందించామన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కడమటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తమపై రాజకీయ వేధింపులు పెరిగాయని దానిని తక్షణమే అయికట్టాలన్నారు. అలాగే మండల పరిధిలోని బదిలీలు చేయాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని జేసీ, పీడీలు తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాజశేఖరంను గెలిపించుకోవాలి




కాకినాడ,,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 24 : ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా తమ కూటమి పార్టీలు మద్దతు ఇస్తున్న సీనియర్ టీడీపీ నాయకులు పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించుకోవాలని ఎన్డీఏ కూటమి కోరింది. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ ఎన్నికపై ఆ పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టబద్రుల నియోజవర్గం తరపున పోటీ చేస్తున్న రాజశేఖరంను గెలిపించుకోవాలని కూటమి నేతలు చెప్పారు. నవంబర్ ఆరో తేదీ లోగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి రాజశేఖరం సభకు పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, సూపర్ బజార్ చైర్మన్ నర్సింగ్ ఆదినారాయణ కూటమి నాయకులు సీ రామ్ కుమార్, మల్లిపూడి వీరు, పెంకే శ్రీనివాస్ బాబా, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, జహీరుద్దీన్ జిలాని, గుత్తుల రమణ, సంగాని నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, ముగ్గుళ్ల బాబూరావు, చిందాన సూరిబాబు, నమ్మి సత్య వేణి, పిల్లారిశెట్టి రాజేశ్వరి, సుంకర తిరుమల కుమార్, పాల్గొన్నారు

# కూటమి అభ్యర్థికి బిజెపి మద్దతు



మండపేట(రాయల్ జర్నలిజం) వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ తెలిపారు. కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ను సూర్యామహాల్ లో సమావేశంలో కలిసి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా బిజెపి శ్రేణులు ఆయన గెలుపు కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు.

# బాణాసంచా విక్రేతలు నిభందనలు పాటించాలి



మండపేట,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 24 బాణాసంచా విక్రేతలు ఖచ్చితంగా నిభందనలు పాటించాలనీ రామచంద్రపురం డి ఎస్ పి బి రామకృష్ణ పేర్కొన్నారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం సమావేశం జరిగింది. రామచం ద్రపురం డిఎస్పీ బి రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. మండపేట టౌన్ మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాణాసంచా తయారీ, తాత్కాలిక విక్రేతలు కు దీపావళి సందర్భంగా సమావేశం నిర్వహించారు. వారికి బాణాసంచా వల్ల కలిగే ప్రమాదాలు, నష్టాలు గురించి తెలిపారు. వాటి నివారణ చర్యలు వివరించారు. ఈ సందర్భంగా సీఐ దొరరాజు మాట్లాడుతూ బాణాసంచా షాపుదారులు అధికారులు గుర్తించిన ప్రదేశాలల్లో సంబంధిత ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు పొందిన తర్వాత మాత్రమే షాప్ లను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. లైసెన్స్ లు పొందకుండా బాణాసంచా ను నిల్వఉ ంచరాదన్నారు. అనుమతులు పొందకుండా బాణాసంచా ను నిల్వ ఉంచితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మండపేట రూరల్ ఎస్ఐ సురేష్, మండపేట టౌన్ ఎస్ ఐ హరికోటి శాస్త్రి మండపేట ఫైర్ స్టేషన్ అధికారి హనుమంతరావు విక్రేతలు పాల్గొన్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ గా నండూరి సుబ్బారావు




రాజమహేంద్రవరంరాయల్ జర్నలిజం, అక్టోబర్ 24 :ఎంతో ప్రాముఖ్యత కలిగిన రాజమండ్రి ఛాంబర్ కు కొత్త కార్య వర్గం కొలువుతీరనుంది. ఈ కార్యవర్గంలో ప్రముఖ కేబుల్ దిగ్గజం నండూరి సుబ్బారావు ను డైరెక్టర్ పదవి వరించింది. సీతంపేట కేబుల్ ఆపరేటర్ గా నండూరి సుబ్బారావు అందరికి సూపరిచి తులు. కేబుల్ రంగం నుండి నండూరి సుబ్బారావు ను డైరెక్టర్ గా నిర్ణయించడం జరిగింది. సీసీసీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పంతం కొండలరావు ప్రోద్భలంతో తనకు ఈ గౌరవం దక్కింది అని నండూరి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఛాంబర్ పెద్దలకు,కేబుల్ అపరేటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియచేసారు. గురువారం సాయంత్రం 5 గంటలకు గౌతమి ఘాట్ వద్ద ఉన్న ఛాంబర్ కల్యాణ మండపంలో జరిగిన అభినందన సత్కార సభకు కేబుల్ ఆపరేటర్లు,నగర ప్రముఖులు హాజరయ్యారు.

# కష్టపడిన వారికి టీడీపీలో గుర్తింపు,పేరాబత్తులను గెలిపించండి: ఎమ్మెల్యే వేగుళ్ల



మండపేట(రాయల్ జర్నలిజం): మండపేట సూర్య కన్వెన్షన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన సదస్సు గురువారం జరిగింది. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ తనకు సుపరిచితుడని పేర్కొన్నారు. ఈయన గతంలో ఎంపీపీ, జెడ్.పి.టి.సి గా పనిచేయటమే కాకుండా తెలుగుదేశంపార్టీ కి విధేయుడిగా పనిచేశారన్నారు. అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవడం, తొలి నుండి పార్టీకి విధేయ తగా ఉండటంతో చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజశేఖర్ పేరును ఖరారు చేశారన్నారు. దీంతో తెలుగుదేశంపార్టీ లో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి ఋజువు అయ్యిందని ఎమ్మెల్యే అన్నారు. గడిచిన ఎన్నికల్లో తనను ఎలా అయితే ఆదరించి అత్యధిక మెజారిటీతో 4వ సారి ఎమ్మెల్యే గా గెలిపించారో అదే విధంగా వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ ను కూడా అదే విధంగా గెలిపించే విధంగా మండపేట నియోజకవర్గం నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ ఇప్పటి నుండే కష్టపడి పనిచేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ వారి వార్డు, గ్రామాలలో ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించాలన్నారు. కనీసం మండపేట నియోజ కవర్గం నుండి 10 వేలు ఓట్లు నమోదు చేయించి ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజశేఖర్ అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కంకణబద్దులై పనిచే యాలన్నారు. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికార ంలో ఉన్నాం కదా అని అలసత్వం వద్దని ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేస్తేనే విజయం సొంతమవుతుందన్నారు. జగన్ అలా అనుకున్నందుకే రాక్షసుడు వంటి జగన్ పాలనలో తాను ఎమ్మెల్సీ గా గెలవటం జరిగిందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబ త్తుల రాజశేఖర్ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో పటిష్టమైన నాయకత్వం ఉందని పేర్కొన్నారు. అదే స్ఫూర్తి, అదే ఐకమత్యం కొనసాగిస్తూ ప్రణాళికాబద్ధంగా పనిచేసి వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అనంతరం మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ సుపరిచితుడైన పేరాబ త్తుల రాజశేఖర్ ను గెలిపించుకునే భాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల ను గెలిపించాలని ప్రతీ ఒక్కరూ విస్తృత ప్రచారం చెయ్యాల న్నారు. సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహి ంచాలన్నారు. ఓట్లు ఇన్వాలిడ్ కాకుం డా ప్రతీ ఒక్కరికీ ఓట్లు ఎలా వెయ్యాలి అనేదానిపై అవగాహన కల్పించాలన్నారు. అద్భు తమైన మెజారిటీతో పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ గా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, బీజేపీ నాయకులు కోటిపల్లి సాయిరాం, కోన సత్యనారాయణ, జనసేన నాయకులు నామాల చంద్రరావు, సరాగుల అబ్బులు, దారపర్తి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇంటిని కూల్చిన వారి పై చర్యలు తీసుకోవాలి



పెదపూడి,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 24 : పెదపూడి మండలం దోమాడలో చెరువు గట్టున గత 70 ఏళ్లుగా నివాసం ఉంటున్నా ముస్లిం వృద్ధురాలు షేక్ అమ్మాజీ ఇంటిని అక్రమంగా కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాలు ఆందోళనకు దిగాయి. గురువారం బాధితురాలు అమ్మాజీతో కలిసి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, దళిత ప్రజా చైతన్యం,ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అన్యాయంగా రాత్రికి రాత్రే ఇళ్ళును ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురి చేసారని భాధితురాలు అమ్మాజీ ఆరోపించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు గుబ్బల ఆదినారాయణ మూర్తి, దళిత ప్రజా చైతన్యం రాష్ట్ర అధ్యక్షులు బుంగ సతీష్ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా ఈ ఆర్ అండ్ బి స్థలములో పది కుటుంబాలు నివాసం ఉంటున్నరన్నారు. ఇంటి పన్ను, కరెంటు బిల్లు చెల్లిస్తున్నట్లు వివరించారు. ఆర్ అండ్ బి, రెవిన్యూ అధికారులకు ఏ విధమైన అడ్డంకులు లేనప్పటికీ రియల్ ఎస్టేట్ వెంచర్ యాజమాన్యం రౌడీలను తీసుకువచ్చి అర్ధరాత్రి దొంగల్లా ఇల్లుని కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కూల్చిన చోటనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఆర్ అండ్ బి స్థలంలో నివానముంటున్న 9 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేయాలని, ఇల్లు కూల్చిన గణపతి వెంచర్ అధినేత తుమ్మలపల్లి గోవిందరాజులు అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం బాధిత కుటుంబం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ అతి సమీపంలోనే ఈ సంఘటన జరిగినప్పటికీ పోలీసులు స్పందిం చకపోవడం తో పోలీస్, రెవిన్యూ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అందయాని ఆరోపించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ ఈ నిరసన శిబిరం కొనసాగుతుం దని, జిల్లా నలుమూ లల నుంచి వివిధ ప్రజాసంఘాల నాయకులతో నిరసన కొనసాగుతు ందని ప్రజా సంఘాలు హెచ్చరిం చాయి. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా నాయకులు మందపల్లి సత్యనారా యణ, ఐఎఫ్టియు నాయకులు రాగుల రఘువులు, కార్మిక సంఘం నాయ కులు బోచ్చా యేసు, రైతు కూలీ సంఘం నాయకులు ఎల్లే సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ : చైర్ పర్సన్ రాణి



మండపేట,రాయల్ జర్నలిజం అక్టోబర్ 24 : పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట పట్టణం 22వ వార్డు ఏడిద రోడ్డులో పంట కాలువ వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను మట్టి దిబ్బలు తొలంగించే పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా,కౌన్సిలర్ శెట్టి కళ్యాణి,డి.ఈ శ్రీనివాసు, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రీసర్వే... గ్రామాల్లో సదస్సులు



అనపర్తి (రాయల్ జర్నలిజం) గ్రామాలలో భూ సమస్యలు పరిష్కారానికి రీ సర్వే గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నారని ఇవి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో రీ సర్వే, రెవెన్యూ అంశములపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూఐదేళ్ల వైకాపా పాలనలోజగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అధికారులను అడిగి ప్రజల నుంచి వస్తున్న సమస్యలపై ఆరా తీశారు..రైతులు చెప్పే సమస్యలను సహనంగా విని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన వ్యక్తిగత ప్రచారం కోసం వందల కోట్లు ఖర్చుపెట్టి రీ సర్వే పేరిట రైతుల భూముల్లో తన పేరుతో సర్వే రాళ్లపై,తన బొమ్మతో పాస్ పుస్తకాలను పంపిణీ చేశారన్నారు. రీ సర్వే పేరిట రైతులను ఇబ్బందులకు



గురి చేశారని విమర్శించారు. సొంత చెల్లి తల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రానికి ఏం చేస్తారని విమర్శించారు. వైసిపి పాలనలో జరిగిన తప్పులు అన్నిటిని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం సమయం, మానవ వనరులు, ధనం వెచ్చించి ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు సిరిసపల్లి నాగేశ్వరరావు, దత్తుడు శ్రీను, బాబా, బాసి,మహేంద్రవాడ గ్రామ కూటమి నాయకులు వెలగల నారాయణరెడ్డి, పడాల రామకృష్ణారెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, కోణాల వెంకటరెడ్డి, సతీష్తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ పాఠశాల బస్సు ఢీకొని విద్యార్థిని మృతి




హైదరాబాద్ : మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలోని సాయి చైతన్య ప్రయివేటు పాఠశాలకు చెందిన బస్సు ఢీకొని అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మృతి చెందింది. అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మత్త లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోయిని చందు, సరితలకు ఇద్దరు కుమార్తెలు. మొదటి కుమార్తె అశ్విని (6) పెద్ద శంకరంపేటలోని సాయి చైతన్య స్కూల్లో ఒకటవ తరగతి చదువుతోంది. ప్రతిరోజు మాదిరిగానే బుధవారం కూడా పాఠశాల ముగిసిన అనంతరం గ్రామాల్లో పిల్లలను దించేందుకు వెళ్లిన బస్సు లక్ష్మాపూర్లో అశ్వినిని కిందకు దించారు. బస్సు నుంచి కిందకు దిగిన అనంతరం అశ్విని ఎటు వెళ్తుందో గమనించకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపడంతో పాపను ఢీకొట్టాడు. ఘటనలో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్న గ్రామస్తులు ఆగ్రహంతో డ్రైవర్ నిర్లక్ష్యమే విద్యార్థిని మృతికి కారణమంటూ.. ఆ బస్సు అద్దాలు, కిటికీలను ధ్వంసం చేశారు. సంఘటనా స్థలంలో విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బైఠాయించారు. కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు అందరి మనసులను కలిచివేసింది. పాఠశాల ముగించుకొని బిడ్డ ఇంటికి వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూసిన తల్లిదండ్రులకు, చిన్నారి మృతి తీవ్ర శోకాన్ని నింపింది. పాఠశాల యాజమాన్యంపై, బస్సు డ్రైవర్పైనా పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ సునీత, సిబ్బంది వివరాలు సేకరించారు.

# ఏపీకి వచ్చేయండి - బెంగళూరు ఐటీ ఇండస్ట్రీకి లోకేష్ పిలుపు




అమరావతి : మౌలిక సదుపాయాల కొరతతో టార్చర్ పెడుతున్న బెంగళూరు విషయంలో మల్టీనేషనల్ కంపెనీలు తమ ప్రణాళికలతో పాటు ఉన్న ఆఫీసుల్ని తరలించేందుకు పునరాలోచన చేస్తున్నాయని ప్రముఖ వ్యాపారవేత్త మోహన్ దాస్ పాయ్ సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అందిపుచ్చుకున్న నారా లోకేష్ ఆయనతో పాటు ఐటీ పరిశ్రమ ప్రముఖులకు ఆహ్వానం పలికారు. ఏపీ ఇండస్ట్రియల్ పాలసీని కొత్తగా ఆవిష్కరించామని పెట్టుబడులతో వస్తే అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. లోకేష్ పిలుపు కాసేపట్లోనే వైరల్ గా మారింది. వాతావరణం సాధారణంగా ఉన్నప్పుడే బెంగళూరులో హెవీ ట్రాఫిక్ ఉంటుంది. వర్షాల కారణంగా పెద్ద ఎత్తున జన జీవనం స్తంభించిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పటికి మెరుగుపడతాయో తెలియదు. అదే సమయంలో బెంగళూరులో ఓవర్ ఫ్లో అయిపోయిందని అక్కడ ఆఫీసులు పెట్టడం కన్నా ప్రత్యామ్నాయం చూసుకోవడం మంచిదని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అందుకే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మరో బెంగళూరు అవసరం ఉందని ప్రకటించారు. అది వివాదాస్పదమయింది. బెంగళూరు ప్రపంచ స్థాయి నగరంగా మారినప్పటికీ ఆ స్థాయిలో మౌలిక సదుపాయాలు పెంచడంలో ప్రభుత్వాలు ఫెయిలయ్యాయి. పది కిలోమీటర్ల ట్రాఫిక్‌కు రెండు గంటలు పట్టే ఘోరమైన పరిస్థితి ఉంటుంది. ఇతర మౌలిక సదుపాయాలు పెరగడం లేదు. నీటి సమస్య కూడా వస్తోంది. గతంలో అలాగే ఓ పారిశ్రామిక వేత్త ట్వీట్ చేస్తే కేటీఆర్ వెంటనే తెలంగాణకు వచ్చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు లోకేష్ ఏపీకి రావాలని అంటున్నారు.

# కార్లు వదిలి నడుచుకుంటూ వెళ్లిన ప్రయాణికులు, ఎందుకంటే!



న్యూఢిల్లీ : బెంగళూరు పేరు చెబితేనే ట్రాఫిక్ అంటూ వాహనదారులు భయపడిపోతూ ఉంటారు. కిలోమీటర్ దూరానికే గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని సగం జీవితం రోడ్డుపైనే గడపాల్సి వస్తుందంటూ తరచూ నగరవాసులు సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. సాధారణ సమయంలోనే ఇలా ఉంటే.. అదే వర్షాలు కురిసి వరద నీటితో రోడ్లు అన్నీ నిండిపోయిన సందర్భంలో ఏర్పడే ట్రాఫిక్ గురించి ఇక చెప్పనవసరం లేదు. తాజాగా అలాంటి పరిస్థితే ఎదురైంది. బుధవారం కురిసిన భారీ వర్షాలకు బెంగళూరు అతలాకుతలమైంది. పలు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. మోకాళ్లలోతు నీటిలో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎలక్ట్రానిక్ సిటీ ఫ్లైఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. టెకీలంతా తమ పనులను ముగించుకొని ఇంటికి వెళ్లే సమయం కావడంతో ఫ్లైఓవర్‌పై భారీగా జామ్ నెలకొంది. దాదాపు మూడు గంటలకు పైగా ఫ్లైఓవర్‌పైనే చిక్కుకుపోయిన పరిస్థితి తలెత్తింది. దీంతో విసుగుచెందిన కొందరు తమ కాళ్లకు పని చెప్పారు. వాహనాలను వదిలేసి నడుచుకుంటూ ఇంటి బాట పట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# రైల్వేస్టేషన్‌లో పోలీసులు తనిఖీలు.. ఒక్కసారిగా ఆగిన జాగిలం.. తెరిచి చూడగా



అమరావతి : అది విశాఖ రైల్వే స్టేషన్.. వచ్చే పోయే రైళ్లతో ట్రాక్ బిజీబిజీగా ఉంది. ప్రయాణికులతో సందడిగా మారింది. ఈ సమయంలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. ప్లాట్‌ఫార్మ్‌పైకి వెళుతూ.. వెళుతూ.. ఆ పోలీసు జాగిలం ఒక్కసారిగా ఆగింది. ఎందుకు ఆగిందని అనుమానం వచ్చింది పోలీసులకు.. ఎంతగా రమ్మన్నా ఆ జాగిలం అక్కడ నుంచి కదలడం లేదు. దీంతో పోలీసులు అక్కడ చెక్ చేశారు. ఇంకేముంది గుట్టుగా గంజాయి స్మగ్లింగ్ జరిగిపోతోంది. డాగ్ చాకచక్యంతో ఆ గుట్టు అంతా బయటపడింది. దాదాపుగా 10:30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. తదుపరి చర్యల కోసం రైల్వే పోలీసులకు అప్పగించారు. తనిఖీలు చేపట్టి గంజాయి గుర్తించిన నార్కో టిక్ స్నిఫర్ డాగ్ సీజర్‌ను, డాగ్ హ్యాండ్లర్ రాంప్రసాద్‌ను అభినందించారు సీపీ బాగ్చి. విశాఖ సిటీలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నిర్వీర్యం చేయడంలో భాగంగా సీపీ.. ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ సహకారంతో అదనంగా 8 స్నిఫర్ డాగ్స్ సిద్ధం చేశారు. వాటిని శిక్షణ నిమిత్తం కేనైన్ ట్రైనింగ్ సెంటర్‌కు పంపారు. ఇవి అతి త్వరలో అందుబాటులోకి వచ్చి నగరంలో గంజాయి ఇతర నార్కోటిక్ డ్రగ్స్ కట్టడిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని సీపీ కార్యాలయం ప్రకటించింది.

# మందేసి.. గాబరా గాబరాగా దోశ తింటున్నాడు.. కట్ చేస్తే..




హైదరాబాద్ : తెలంగాణలో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. గొంతులో దోశ ఇరుక్కొని ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని సుభాష్‌నగర్‌లో నివాసముంటున్న వెంకటయ్య (43) అనే వ్యక్తి మద్యం సేవించిన అనంతరం దోశ తింటున్నాడు. ఈ క్రమంలో, దోశ గొంతులో ఇరుక్కుకపోవడంతో శ్వాస అందలేదు. నీళ్లు తాగుతుండగానే పక్కకు ఒరిగిపోయి.. అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. కళ్లెదుటే ఇంటి పెద్ద దిక్కు ప్రాణాలు వదలడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వెంకటయ్యకు భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారని తెలిసింది. ఇటీవల ఇలాంటి ఘటనే కేరళలోనూ వెలుగుచూసింది. వలయార్‌లో ఇడ్లీలు తినే పోటీలు జరిగాయి. తక్కువ సమయంలో.. ఎక్కువ ఇడ్లీలు తినే ప్రయత్నంలో 50 సంవత్సరాల వయసున్న వ్యక్తి మృతి చెందాడు. పోటీలో భాగంగా ఇడ్లీలు తింటున్న సమయంలో.. గొంతులో ఇరుక్కుపోవడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. తక్కువ సమయంలో ఎక్కువ ఫుడ్ వేగంగా తిన్నప్పుడు లేదా తినే సమయంలో మాట్లాడితే, ఆహారం శ్వాసనాళంలో చిక్కుకుని.. ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

# ఏపీకి మరో గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం.. అమరావతి రైల్వే లైన్‌కు కేబినెట్ ఆమోదం



అమరావతి : అమరావతి 2.O వర్షన్ నడుస్తోందిప్పుడు. రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. తుళ్లూరు మండలం లింగాయపాలెం-ఉద్దండరాయునిపాలెం వద్ద 160 కోట్ల రూపాయలతో సీఆర్‌డీఏ కోసం జీ7 బిల్డింగ్ పనులను 2017లో ప్రారంభించారు. దాదాపు ఏడేళ్ల గ్యాప్ తరువాత ఆ ప్రాజెక్ట్ పనులను మళ్లీ ప్రారంభించారు. ఈసారి పనులు ఆగడం కాదు.. టార్గెట్ లోపు పూర్తిచేయాలనే టార్గెట్ కూడా పెట్టారు. ఈ క్రమంలోనే అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ మోదీ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అమరావతి ప్రగతికి రైల్వే ద్వారా పనుల వేగాన్ని పెంచింది. ప్రస్తుతం అమరావతికి వెళ్లే రైలు మార్గాన్ని రూపొందించేందుకు భారతీయ రైల్వే సంస్థ వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య ప్రాంతాలలో రైలు మార్గానికి అవసరమైన భూమిని సేకరించాలని ఇప్పటికే రైల్వే శాఖ కార్యాచరణ మొదలు పెట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలోని 97 గ్రామాలలో భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వటంతో భూసేకరణలో వేగం పుంజుకోనుంది. కొత్త రైల్వే లైన్ ద్వారా ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లోని రాజధాని నగరం అమరావతికి సులభంగా ప్రయాణించేందుకు వీలవుతుంది. కొత్త రైల్వే లైన్ భాగంగా కృష్ణా నదిపై కృష్ణా నదిపై 3.233 కి.మీ పొడవైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కారణంగా అమరావతికి చెన్నై, కొలకత్తా, హైదరాబాద్, ఢిల్లీ నగరాలతో అనుసంధానం చేయనున్నారు. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఖమ్మం జిల్లాల మీదుగా కొత్త రైలు మార్గాన్ని నిర్మించేందుకు దాదాపు 450 హెక్టార్ల భూమిని వినియోగించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని సేకరించటం కోసం దాదాపు 2000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని రైల్వే శాఖ ఇది వరకే అంచనా వేసింది. ఈ కొత్త రైల్వే లైన్ లో మొత్తం తొమ్మిది స్టేషన్లు ఉండనున్నాయి. పెద్దాపురం, చిన్నరావులపాలెం, గొట్టిముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావురు స్టేషన్లు ఈ రైల్వే లైన్ లో ఉంటాయి. వీటిలో అమరావతిని ప్రధాన స్టేషన్‌గా అభివృద్ధి చేయటానికి రైల్వే నిర్ణయం తీసుకుంది. 2029 నాటికి అమరావతి నగరాన్ని %ూ×% నగరంగా సుందరంగా తీర్చిదిద్దాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. వచ్చే మూడేళ్లలో అమరావతికి రైల్వే ట్రాక్ పూర్తి చేసేందుకు రైలు శాఖ కసరత్తు చేస్తోంది.

# అల్లకల్లోలం.. దూసుకొస్తున్న తీవ్ర తుఫాన్ దానా.. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..




అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర తుఫాన్‌గా బలపడింది. దానా తుఫాన్ తీరం వైపునకు దూసుకొస్తోంది. గురువారం అర్ధరాత్రి పూరి-సాగర్ ఐలాండ్ దగ్గర తీరందాటనుంది. తీరందాటే సమయంలో 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. దానా ప్రభావం ఒడిశా-బెంగాల్ రాష్ట్రాలపై ఎక్కువగా పడింది. ఒడిశాలోని పారాదీప్‌లో అత్యధికంగా 62 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కేంద్రపరా జిల్లాలోని రాజ్‌నగర్‌లో కేవలం నాలుగు గంటల్లో 24 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాన్‌పై ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ హైలెవల్ మీటింగ్ నిర్వహించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి. ఇప్పటికే తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని 14 జిల్లాలకు చెందిన 10 లక్షల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. భద్రక్, బాలాసోర్, జాజ్‌పూర్, కటక్, ఖుర్దా, జగత్‌సింగ్‌పూర్, కేంద్రపాడ, పూరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షం ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తోంది. బలమైన గాలులకు బాలాసోర్, పూరిలోని కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడిపోయాయని తెలిపారు అధికారులు. పూరీ ఆలయంలో దర్శనాలను రద్దు చేశారు అధికారులు. ఆలయంపై తుఫాన్ ఎఫెక్ట్ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పశ్చిమ బెంగాల్‌పైనా దానా ప్రభావం పడింది. కోల్‌కతాలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కోల్‌కతా నగరంతో పాటు దక్షిణాది జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర, దక్షిణ 24 పరగణాలు, పుర్బా, పశ్చిమ్ మెదినీపూర్, ఝార్‌గ్రామ్, కోల్‌కతా, హౌరా, హుగ్లీ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని IMD హెచ్చరించింది. మత్స్యకార కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు. జార?ండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్, తూర్పు సింగ్‌భూమ్ జిల్లాల్లోనూ భారీవర్షాలు పడే అవకాశం ఉంది.

**ఏపీలో కూడా భారీ వర్షాలు..**

ఏపీపై దానా తుఫాన్ స్వల్ప ప్రభావం చూపుతుందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తరకోస్తాలో ఉరుములతో కూడిన జల్లులు, భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దానా తుఫాన్ తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. దానా తుఫాన్ ప్రభావం ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలపై పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తీర ప్రాంతం వెంబడి భారీ ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. తుఫాన్ ప్రభావంతో కోల్‌కతా, భువనేశ్వర్ విమానాశ్రయాల్లో 15 గంటల పాటు సేవలను నిలిపివేశారు. మరోవైపు 200లకు పైగా రైళ్లను రద్దు చేశారు అధికారులు.

# పుల్వామాలో మరో ఉగ్రదాడి



న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాలోని ట్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు మరో దాడికి పాల్పడ్డారు. ఉగ్రవాదులు కాశ్మీరేతర కార్మికులను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ దాడిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆర్మీ సిబ్బంది అతనిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయన పరిస్థితిని ప్రమాదకరంగా పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పుల్వామాలోని ట్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికుడిపై కాల్పులు జరిపారు. గాయపడిన ప్రీతమ్ సింగ్‌ను ఆస్పత్రికి తరలించారు. గత వారం రోజులుగా కాశ్మీరేతర కార్మికులపై దాడులు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి గందర్‌బాల్‌లోని శ్రీనగర్-లేహ్ హైవేపై సోనామార్గ్ సమీపంలోని గగాంగిర్ ప్రాంతంలో ఒక టన్నెల్ నిర్మాణ సంస్థకు చెందిన కార్మికులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనలో ఒక వైద్యునితో సహా ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో కాశ్మీరీలు మరియు కాశ్మీరేతర కార్మికులు కూడా ఉన్నారు. కాశ్మీర్‌లో వలస కార్మికుల సంఖ్య భారీగా ఉంది. వారు ఇక్కడి వివిధ ప్రాజెక్టులలో పని చేస్తున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ వంటి రాష్ట్రాలకు చెందిన కార్మికులు కాశ్మీర్‌లో ఆపిల్ తోటలు, నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్టులలో పనిచేస్తున్నారు. 2021లో కూడా వలస కార్మికులపై ఉగ్రదాడులు జరిగాయి, ఇప్పుడు మళ్లీ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

# అమ్రపాలి పోస్టింగ్‌పైనే ఆసక్తి !




అమరావతి : గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్‌గా పని చేస్తూ ఏపీకి రావాల్సి వచ్చిన ఐఏఎస్ కాట అమ్రపాలికి ఎక్కడ పోస్టింగ్ ఇస్తారన్నదానిపై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఆమె చురుకైన ఆఫీసర్ కాబట్టి పవన్ కల్యాణ్ పేషీలో పోస్టింగ్ ఉటుందని కొంత మంది మొదటి రోజు నుంచే ప్రచారం ప్రారంభించారు. కానీ విజయవాడ కమిషనర్, గ్రేటర్ విశాఖ కమిషనర్ వంటి పోస్టులకూ ఆమె పేరు పరిశీలిస్తున్నారని చెబుతున్నారు. అమ్రపాలికి ఉన్న ఇమేజ్ కారణంగా ఈ చర్చ జరుగుతోంది. పనితీరులో ఆమె అద్భుతాలు సృష్టించినట్లుగా ఇప్పటి వరకూ రికార్డులు లేవు. కాట అమ్రపాలి విశాఖలోనే ఎక్కువ కాలం గడిపారు. చదువులు కూడా ఎక్కువగా అక్కడే గడిచాయి. ఆమెను ఏపీ క్యాడర్ కు కేటాయించడానికి కారణం యూపీఎస్సీకి దరఖాస్తు చేసినప్పుడు పర్మినెంట్ అడ్రస్‌గా విశాఖ పెట్టడమే. అక్కడకు కమిషనర్‌గా వెళ్లేందుకు కాట అమ్రపాలి కూడా ఆసక్తి చూపే అవకాశం ఉంది. చంద్రబాబు స్టైల్ మేనేజ్‌మెంట్‌లో ఐఏఎస్ అధికారుల శక్తి సామర్థ్యాలు, వారికి ఏ ఏ విభాగాల్లో పట్టు ఉందో చూసి పోస్టింగులు ఇస్తారు. ఇప్పుడు అమ్రపాలి విషయంలోనూ అలాగే అసెస్‌మెంట్ చేసి పోస్టింగ్ ఖరారు చేయనున్నారు. అటూ ఇటూ మారిపోయిన ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లలో ఎవరెవరికి పోస్టింగ్ ఇస్తారు.. ఎవరెవరికి ఇవ్వరు అన్నదానిపై ఎలాంటి చర్చలు లేవు.

# Your actions are inexplicable, ex-bureaucrats tell Mamata Banerjee



The Constitutional Conduct Group, a group of former civil servants, on Wednesday told West Bengal Chief Minister Mamata Banerjee that some of her administrative actions in the rape and murder case of a junior doctor in Kolkata were inexplicable.In an open letter, the group said that it was concerned about the lack of answers to disturbing questions that the media and others had raised relating to the case and asked why and how there had been "so many missteps" by the Banerjee government.A 31-year-old postgraduate trainee was found dead at Kolkata's state-run RG Kar Medical College and Hospital on August 9. The incident has sparked protests across the country.The former bureaucrats said they hoped Banerjee would ensure that no person, irrespective of how highly-placed they may be, is protected in the matter."…we do find some of your actions inexplicable," read their letter. "[As the head of state government and health and home affairs] it was for you and your officers to take steps to prevent the commission of the crime, or solve it quickly before the CBI [Central Bureau of Investigation] stepped in. What is the point, then, in your leading protest marches? Who or what are you protesting against?"Banerjee also holds the Home and Hill Affairs, and Health and Family Welfare ministerial portfolios.On August 13, the Calcutta High Court transferred the rape and murder case to the Central Bureau of Investigation. The High Court had also asked the West Bengal government why it had initially registered the doctor's death as a suicide.The former civil servants said they were puzzled by Banerjee and that the Central Bureau of Investigation's inquiry must be completed by August 18 and that the "guilty persons should be hanged".They said that the comments were "obviously playing to the gallery" as investigations into such cases of serious crimes cannot be completed in a few days."Besides, all crimes have to be tried by the courts, and sentences on conviction can only be passed by them," the former bureaucrats said. "Demanding that the guilty persons be hanged will not influence the court's decision."The former bureaucrats asked Banerjee why the incident was reported to the junior doctor's parents in instalments, "first as illness, then as death, then as suicide, and only finally" as a case of rape and murder. "The Kolkata police have denied that they had told the parents that it was a case of suicide; if so, who did?" they asked.The retired civil servants said that the principal of the medical institute should have contacted the family and registered a first information report. "Not only did he not do this, he wanted to know why the doctor on duty had gone to sleep in the seminar room, knowing fully well that there was no place for the doctors on duty to rest at night," they said.They also asked why the principal had been transferred from the medical institute, only to be appointed to the position at another college in Kolkata.The parents of the trainee doctor "seem to have reported that other junior doctors were complicit" in the rape and murder, they said. If true, this is a serious matter and the strictest action must be taken against them and "prevent the possibility of anything like this happening" again."It is widely rumoured that a racket, involving sex, drugs, human organs and medical waste was being run in the RG Kar Hospital and that the unfortunate victim of this case had reported these facts to her seniors, but no action was taken," the former bureaucrats said. "If this is a wild allegation maliciously reported in a section of the media, why has it not been appropriately countered by the state government?"The Constitutional Conduct Group also questioned why the protesting junior doctors had specifically asked for action to be taken against the former principal, the medical superintendent, the dean of students' affairs and the head of the chest medicine department. "Why have they singled out these personnel?" they asked.Taking suo motu cognisance of the case, the Supreme Court on Tuesdaydirected the central investigating agency to submit a status report by Thursday. It also constituted a National Task Force of doctors to recommend measures to ensure safety in the workplace for medical professionals.Meanwhile, the state government on Wednesday removed Suhrita Paul, who was appointed the principal of the institute days after the protests started, The Indian Express reported. Manas Kumar Bandyopadhyay was made the new principal of the college.The hospital's Medical Superintendent and Vice-Principal Dr Bulbul Mukhopadhyay was replaced by Saptarshi Chatterjee.The Kolkata Police also suspended three of its officials in connection with the vandalism and assault on protestors at the medical institute on August 15.On August 16, the Calcutta High Court criticised the lack of security measures in place to stop the violence. The state government told the High Court that security arrangements were in place at the medical college, but police personnel had been overwhelmed by the mob.

# Why PM Modi is Taking a 20-Hour Train Instead of Flight for 7-Hour Visit to Ukraine?




Prime Minister Narendra Modi is currently on a visit to Poland. Following this, PM Modi will be travelling to Ukraine on August 23. However, instead of taking a flight to Kiev, he is travelling from Poland to Ukraine on a special train.The train, known as Train Force One is known for its luxury facilities and world class service. Interestingly, PM Modi will undertake this 20-hour overnight train journey for his seven-hour long visit to the Ukrainian capital.The reason behind this long train journey is that all airports in Ukraine are closed owing to the Russia-Ukraine war. Hence, travel by train is considered to be a safe option.Prime Minister Modi will leave for Kyiv Thursday evening, as per Indian time. During his visit to Ukraine, PM Modi will meet President Volodymyr Zelenskyy. It is expected that important defense deals will also be signed between the two countries during PM Modi's visit.PM Modi is not the only person to travel to Ukraine by Train Force One. Several other international personalities have traveled by this train during the ongoing Ukraine-Russia war. Earlier, US President Joe Biden has traveled to Ukraine by this special train. In 2022, French President Emmanuel Macron as well as German Chancellor Olaf Scholz and former Italian Prime Minister Mario Draghi has travelled to Ukraine by this train.Originally built in 2014 for tourists in Crimea, this train has a beautiful, modern interior, which looks like a high-end hotel on wheels. The train features a large table for important meetings, a plush sofa and a wall-mounted TV. Arrangements have also been made for sleeping and resting.The train has advanced security measures to protect its VIP passengers. From armored windows to secure communication systems, Train Force One is designed to handle the most challenging scenarios. The train is equipped with surveillance systems, a secure communication network and a dedicated team of security personnel.Modi, who is visiting Ukraine at the invitation of President Zelenskyy, has said that he will share with the Ukrainian leader perspectives on peaceful resolution of the ongoing conflict.PM Modi's visit to Kyiv comes nearly six weeks after his high-profile trip to Moscow which triggered criticism from the US and some of its Western allies.

# CCTV Caught Rape-Murder Accused Staring at RG Kar Victim Day Before Crime, Then He Struck Well Past Midnight

The noose is tightening around Sanjay Roy, the accused in the RG Kar Hospital rape and murder case, after CCTV footage, his "confession", and scientific evidence established his presence near the 31-year-old victim a day before the crime.Sources told CNN-News18 that Roy, during his interrogation by Kolkata Police, confessed that he had observed the victim at the chest medicine ward on August 8, a day before the crime. CCTV footage of the ward also corroborates that Roy - a 33-year-old civic volunteer who had easy access to the hospital - was in the ward at around 11am - the same time when the victim and four other junior doctors were present in the ward."The CCTV footage captures Roy glaring towards them," the sources added.The Central Bureau of Investigation (CBI) is taking on record the statements of the four doctors to understand if anyone observed Roy in the ward.Evidence so far suggests the victim entered the seminar hall at around 1am on August 9. She was last seen at 2.30am when, according to sources, a junior doctor revealed speaking to her at the seminar hall. The doctor added that the 31-year-old "went back to sleep" after their conversation.Roy has been captured on CCTV, entering the hos-




pital at 4am and the agency suspects that the crime is likely to have been committed around this time.

**'SEXUAL PERVERT, NO REMORSE'**

Sources in the agency, which is probing the heinous crime that has sparked massive outrage, said Roy appears to be a "sexual pervert" with "animal-like instincts" who has shown no remorse during his questioning.The sources added that Roy, while confessing to the crime, narrated the sequence of events without a hint of emotion during his psychometric tests.The post-mortem report of the 31-year-old doctor said her death was primarily due to "manual strangulation associated with smothering". It said that the doctor had abrasions on her cheeks, lips, nose, neck, arms and knees - and the "evidence of forceful penetration/insertion in her genitalia". Her family and a section of experts have told the media that they suspect the involvement of multiple people, though investigators are yet to comment on this.Roy's involvement in the brutal crime has also thrown up questions such as how he had easy access to the hospital's wings and how he could roam around the premises by introducing himself as a police official despite being a civic volunteer - a member of an informal state-wide unit created by the ruling Trinamool Congress (TMC) that helps police in traffic management and crowd management during events.

**'WOULD BEAT HIS WIFE'**

Since the case hit headlines, several people have shared stories of Roy's misdemeanour, including his former mother-in-law.The woman claimed that Roy would beat his then wife and alleged that he "bashed" his three-month pregnant wife, causing a miscarriage. She also demanded that Roy be "hanged" for his crime.Probe into Roy has revealed that he had multiple failed marriages. Cops also found porn on his mobile phone and several media reports indicate he drank and visited two brothels before unleashing brutality on the trainee doctor.Sources indicate that Roy had a history of inappropriate behaviour with women at the hospital.











## ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్‌కు ఆదిలోనే షాక్.. తొలి రోజు ముగిసిన ఆట




పుణె: భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్.. మొదటి ఇన్నింగ్స్‌లో 259 పరుగులకు ఆలౌటైంది.అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్‌ను ఆరంభించిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్ శర్మ (0) డకౌట్‌గా వెనుదిరిగి నిరాశపర్చాడు. టిమ్ సౌథీ బౌలింగ్‌లో రోహిత్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అప్పటికి జట్టు స్కోరు ఒక పరుగు మాత్రమే. తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమ్‌ఇండియా 16/1 స్కోరుతో ఉంది. శుభ్‌మన్ గిల్ (6 బ్యాటింగ్ ), యశస్వి జైస్వాల్ (10 బ్యాటింగ్) నాటౌట్‌గా క్రీజులో ఉన్నారు. భారత్ ఇంకా 243 పరుగుల వెనుకంజలో ఉంది.తొలుత న్యూజిలాండ్ బ్యాటర్లలో ఓపెనర్ దేవాన్ కాన్వే (76బీ 141 బంతుల్లో 11 ఫోర్లు) అర్ధ శతకం బాదగా.. రచిన్ రవీంద్ర (65బీ 105 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. 45 నెలల తర్వాత భారత టెస్టు జట్టులోకి వచ్చిన స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (7/59) న్యూజిలాండ్ ఆలౌట్ కావడంలో కీలకపాత్ర పోషించాడు. టెస్టుల్లో అతడు ఐదు వికెట్ల కంటే ఎక్కువ పడగొట్టడం ఇదే తొలిసారి. సుందర్ ఈ ఇన్నింగ్స్‌లో ఐదుగురు బ్యాటర్లను క్లీన్‌బౌల్డ్ చేయడం విశేషం. రవిచంద్రన్ అశ్విన్ (3/59) కూడా రాణించాడు.

## మా ప్రధాన పేసర్లందరూ భారత్‌తో అన్ని టెస్టులు ఆడకపోవచ్చు: హేజిల్‌వుడ్



ఆస్ట్రేలియా జట్టు పేస్ దళంలోని ముగ్గురు ప్రధాన బౌలర్లు బోర్డర్‌-గావాస్కర్ ట్రోఫీలోని అన్ని టెస్టుల్లో ఆడే అవకాశం లేదన్న సీమర్ హెజిల్‌వుడ్ అభిప్రాయపడ్డాడు.అతడు ఓ దేశీయ మ్యాచ్‌కు సాధన చేస్తున్న వేళ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం క్రికెట్‌లో తీరిక లేని షెడ్యూల్ ఉందని పేర్కొన్నాడు. ప్రధాన బౌలర్లు మొత్తం 2023-24 సీజన్‌లో పాక్, విండీస్, న్యూజిలాండ్‌తో జరిగిన ఏడు టెస్టులకు వరుసగా అందుబాటులో ఉండటం చాలా అరుదైన విషయమన్నాడు. ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌కు వెన్నెముక శస్త్రచికిత్స కారణంగా అందుబాటులో ఉండకపోవడం..బౌలింగ్ దళంపై పనిభారాన్ని పెంచుతుందన్నాడు. కానీ, గతంలో వలే వరుసగా ముగ్గురు పేసర్లు జట్టులో జరగకపోవచ్చని అభిప్రాయపడ్డాడు. “టీ20, వన్డేల వలే ఎన్ని ఓవర్లు బౌల్ చేయాలో తెలుస్తుంది.. కానీ, టెస్టుల్లో ప్లానింగ్‌తో బౌలింగ్ చేయించలేరు. 25 ఓవర్లు బౌలింగ్ చేయాల్సి రావచ్చు. అందుకే ఫిట్‌గా ఉంటే ఆడాలి.. లేకపోతే ఆడకూడదు” అని వ్యాఖ్యానించాడు.కానీ, ఏ ఆటగాడు ఆస్ట్రేలియా, ఇండియా తలపడే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి విశ్రాంతి తీసుకోవాలని కోరుకోడని హెజిల్‌వుడ్ అభిప్రాయపడ్డాడు. ముందురోజు నాటికి మీరు ఆడగలరు అనుకుంటే మైదానంలోకి దిగాలి.. లేకపోతే పక్కన కూర్చోవాలన్నాడు. ఒకరిద్దరు యువ ఆటగాళ్లు కూడా భారత్‌తో సిరీస్ సందర్భంగా జట్టులోకి రావచ్చని అభిప్రాయపడ్డాడు.భారత్, పాక్‌తో సిరీస్‌లకు తాజాగా హెజిల్‌వుడ్, కెప్టెన్ పాట్ కమిన్స్ సిద్ధమవుతున్నారు. తాజాగా వారు దేశవాళీలోని వన్డేకప్‌లో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. పెర్త్ టెస్ట్‌లో పేసర్ స్కాట్ బోలాండ్ కూడా ఆసీస్ జట్టులో భాగమయ్యే అవకాశాలున్నాయి. అతడు ఇప్పటి వరకు టెస్ట్ ఫార్మాట్‌లో జాతీయ జట్టుకు ఆడలేదు. ఈ విషయాన్ని హేజిల్‌వుడ్ కూడా చూచాయగా చెప్పాడు. అతడు ఎలా ఆడతాడో తము తెలుసని.. రానున్న టెస్ట్ సిరీస్‌ల్లో , విదేశీ పర్యటనల్లో కూడా ఆడే అవకాశం ఉందన్నాడు. అతడు ఎంత ఎక్కువ ఆడితే అంతగా రాణిస్తాడని తెలిపాడు.మరోవైపు భారత్ కూడా ప్రధాన పేసర్ షమీ లేకుండానే ఆస్ట్రేలియాకు వెళ్లే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో అతడి స్థానంలో మయాంక్ యాదవ్‌కు స్థానం కల్పించాలనే వాదనలు తెరపైకి వచ్చాయి. శస్త్ర చికిత్స నుంచి కోలుకుంటున్న షమీ పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో జట్టు యాజమాన్యం అతడిని ఎంపిక చేయడంపై విముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో రోహిత్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించాడు.

## వజ్రాల వేటలో తమన్నా బిజీ!




మిల్కీబ్యూటీ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ ఫుల్ స్వింగ్లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసన అవకాశాలు లేకపోయినా? తనదైన బ్రాండ్ తో కొత్త ఛాన్సులు ఒడిసి పట్టుకుంటుంది. సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటే ప్రయత్నాలు చేస్తోంది. ఓవైపు ఇలా సినిమాలు చేస్తూనే మరోవైపు ఐటం భామగానూ దూకుడు కొనసాగిస్తోంది. ఇటీవలే స్త్రీ -2లో ఐటం పాటతో మరోసారి మెరిసింది. ప్రస్తుతం ఓదెల-2లో నటిస్తోంది.అలాగే సికిందర్ కా ముక్దర్ అనే సినిమాలోనూ తమన్నా నటిస్తోంది అన్న విషయం కన్ఫమ్ అయింది. ఇంతకాలం ప్రచారంలో ఉన్న వార్త ఇప్పుడు ఖరారైంది. చోరీకి గురైన 60 కోట్ల వజ్రాలు..ఓటమిని అంగీకరించని ఇన్ స్పెక్టర్ అనే వ్యాఖ్యల్ని జోడించింది. దీంతో ఈ కథ వజ్రాల బ్యాక్ డ్రాప్ లో సాగుతుందని తెలుస్తోంది. రహస్యం, నేరం, సంకల్పం లాంటి అంశాలతో క్రైమ్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని నీరజ్ పాండే తెరకెక్కిస్తున్నారు.అవినాష్ తివారీ, జిమ్మీ షెర్గిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని థియేటర్ లో కాకుండా ఓటీటీలోనే రిలీజ్ చేస్తున్నారు. ఇలా తమన్నా సినిమాల పరంగా బిజీగానే ఉంది. అలాగే వెబ్ సిరీస్ లు కూడా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, హిందీల్లో కొన్ని వెబ్ సిరీస్ లు చేసిన అమ్మడు ప్రస్తుతం డార్లింగ్ పార్టనర్స్ అనే సిరీస్ చేస్తోంది. ఇక్కడ అమ్మడు మరింత బోల్డ్ పెర్మార్మెన్స్ తో అదర గొడుతుంది.తమన్నా బ్యూటీని వెబ్ సిరీస్ లు పర్ఫెక్ట్ గా హైలైట్ చేస్తున్నాయి. సినిమాల్ని మించి ఇక్కడ మరింత ఫేమస్ అవుతుంది. అలాగే వ్యక్తిగతంగానూ అమ్మడు సాఫీగా సాగిపోతుంది. విజయ్ వర్మతో కొంత కాలంగా ప్రేమలోనూ మునిగి తేలుతోంది. ఈ విషయంలో తమన్నా కొంత ఒత్తిడిని ఎదుర్కుంటుంది. వివాహం ఎప్పుడు అంటూ తమన్నా కి రోజూ వేలల్లో పోస్టులు పాస్ అవుతున్నాయి.

## సంక్రాంతి క్లాష్.. ఆ కుర్ర హీరోకు లక్కీ ఛాన్స్




సంక్రాంతి సీజన్.. సినిమా వాళ్లకు చాలా స్పెషల్ అనే చెప్పాలి. కచ్చితంగా ఏటా పొంగల్ కు అనేక చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తుంటాయి. టాక్ తో సంబంధం లేకుండా భారీ వసూళ్లను అందుకుంటాయి. దీంతో మేకర్స్.. పొంగల్ సీజన్ పై ఎక్కువ ఫోకస్ చేస్తుంటారు. సంక్రాంతికే తమ చిత్రాలను రిలీజ్ చేయాలని భావిస్తుంటారు. అయితే వచ్చే ఏడాది పొంగల్ కు మొత్తం ఎన్ని సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తాయనేది ఇప్పటికీ ఇంకా ఫిక్స్ అవ్వలేదు.అందరి కన్నా ముందు మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర.. కర్చీఫ్ వేసుకోగా రీసెంట్ గా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అదే తేదీన స్టార్ హీరో రామ్ చరణ్ గేమ్ ఛేంజర్.. రిలీజ్ కానుంది. సీనియర్ బాలకృష్ణ %చీదీఖ% 109 మూవీ కూడా సంక్రాంతికే విడుదల కానుంది. వెంకటేష్, అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ మాత్రం వాయిదా పడేలా కనిపిస్తోంది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన రాకపోయినప్పటికీ.. పోస్ట్ పోన్ అవ్వడం నిజమేనని టాక్ వినిపిస్తోంది.అదే సమయంలో నాగచైతన్య.. తండేల్ మూవీ కూడా సంక్రాంతికి వస్తుందని కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. కానీ మేకర్స్ రీసెంట్ గా తమ నిర్ణయాన్ని మార్చుకున్నారని ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ చేయనున్నారని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు యంగ్ హీరో సందీప్ కిషన్ మంచి ఛాన్స్ కొట్టేశారని సినీ వర్గాలు అంటున్నాయి. తండేల్ తప్పుకోవడంతో.. సందీప్ కిషన్ మజాకాకు థియేటర్లు బాగా దొరుకుతాయని చెబుతున్నాయి.గేమ్ ఛేంజర్ ను తెలుగు రాష్ట్రాల్లోని 50 శాతానికి పైగా థియేటర్ల విడుదల చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నట్లు కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. స్పెషల్ అండ్ బెనిఫిట్ షోలు వేయనున్నారట. అదే సమయంలో బాలయ్య మూవీకి 25 శాతం థియేటర్లు దక్కనున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు మజాకా.. మిగతా థియేటర్లలో ఎక్కువ భాగం దక్కించుకోనుందన్నమాట. మాస్ ఎంటర్టైనర్ గా త్రినాథరావు నక్కిన ఆ మూవీని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే.ఇప్పటికే దాదాపు మొత్తం షూటింగ్ పూర్తి చేసుకున్న మజాకాను ఏకే ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేమ్ అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయనున్నారు. మరి సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్న మజాకా మూవీ.. సందీప్ కిషన్ కు ఎలాంటి విజయాన్ని అందిస్తుందో వేచి చూడాలి.

## తమన్‌కి 2025లో వాయింపు తప్పేలా లేదు!



గత ఏడాది ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన థమన్ అందులో ఒక్క సినిమా సైతం మ్యూజికల్ హిట్ అందుకోక పోవడంతో కాస్త స్లో అయినట్లు అనిపించింది. ఈ ఏడాది ఇప్పటి వరకు గుంటూరు కారం సినిమాతో పాటు రసవతి, సబ్ థామ్ అనే తమిళ సినిమాలతో వచ్చాడు. గుంటూరు కారం మ్యూజికల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నా కమర్షియల్‌గా నిరాశ పరిచింది. దాంతో థమన్ నుంచి మరో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కోసం ఫ్యాన్స్‌తో పాటు, ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాదిలో థమన్ సంగీతం అందిస్తున్న సినిమాల్లో సింగం అగైన్, బేబీ జాన్ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఆ రెండూ హిందీ సినిమాలే కావడం విశేషం.హిందీ సినిమాలకు సంగీత దర్శకుడిగా వ్యవహరించడం కంటే ఆయన నుంచి తెలుగు, తమిళ సినిమాలను ఎక్కువ మంది ఆశిస్తూ ఉంటారు. ఈ ఏడాది గుంటూరు కారంతో మినహా మిగిలిన సినిమాలతో నిరాశ పరచిన థమన్ వచ్చే ఏడాది మాత్రం సాలిడ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ముఖ్యంగా ఆయన సంగీతం అందిస్తున్న రాజాసాబ్ సినిమా వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమా నుంచి ఇటీవలే మోషన్ పోస్టర్ వచ్చింది. మోషన్ పోస్టర్ మ్యూజిక్ కి పాజిటివ్ మార్కులు పడ్డాయి. త్వరలోనే టీజర్ ని రాజాసాబ్ మేకర్స్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.వచ్చే ఏడాదిలో రాబోతున్న మరో భారీ సినిమా 'ఓజీ'. పవన్ కళ్యాణ్ హీరోగా సాహో సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఓజీ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లోనే విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. పవన్ సినిమా కనుక థమన్ నుంచి అదనపు వర్క్ ని ఆశించవచ్చు. రాజాసాబ్, ఓజీ సినిమాలు మాత్రమే కాకుండా వచ్చే ఏడాది ఆయన సంగీత సారధ్యంలో గేమ్ ఛేంజర్ సినిమా సైతం రాబోతుంది. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న గేమ్ ఛేంజర్ నుంచి ఇప్పటికే రెండు పాటలు వచ్చాయి. ఆ పాటలు మంచి స్పందన దక్కించుకున్నాయి. సంక్రాంతి సీజన్ కి గేమ్ ఛేంజర్ రాబోతుంది. సంక్రాంతి మొదలుకుని వరుసగా థమన్ సినిమాలు ఉన్నాయి.ఒకేసారి రెండు మూడు సినిమాలు వచ్చే అవకాశాలు లేకపోలేదు. అందుకే ఆయన పై పని ఒత్తిడి అధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. పాటలు, రీ రికార్డింగ్, బీజీఎం, టీజర్ లకు వర్క్ ఇలా అన్నింటిని బ్యాలన్స్ చేస్తూ వెళ్లాలి అంటే థమన్ చాలా కష్టపడాల్సి ఉంటుంది అంటూ ఆయన సన్నిహితులు చెబుతున్నారు. బాలకృష్ణ తో బోయపాటి చేయబోతున్న అఖండ 2 సినిమాకు థమన్ ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేయడం జరిగింది. కనుక ఆ సినిమా కోసం మరోసారి బాక్స్ లు బద్దలు కొట్టే విధంగా థమన్ నుంచి మ్యూజిక్ ను ఆశిస్తున్నారు. కనుక థమన్ అఖండ 2 కోసం ది బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వాల్సి ఉంది. మొత్తానికి వచ్చే ఏడాది పెద్ద సినిమాలు చేతిలో ఉన్న కారణంగా థమన్ కి భారీ వాయింపు తప్పదనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు.

## కంగువా.. బాగానే లేపుతున్నారు కానీ..



'బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ తరహా చిత్రం కంగువా.. తమిళ సినీ ఇండస్ట్రీలో మైలురాయిగా నిలుస్తుంది..' రీసెంట్ గా స్టార్ హీరో సూర్య చేసిన కామెంట్స్ ఇవి. అదే సమయంలో తమిళనాడుకు చెందిన బయర్స్, సినీ ప్రియులు కూడా కోలీవుడ్ బాహుబలిగా కంగువాను ట్రీట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బాహుబలి స్థాయిలో కంగువా భారీ హిట్ అవుతుందని, అనేక రికార్డులు బద్దలు కొట్టి కోలీవుడ్ స్థాయిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతుందని ఆశలు పెట్టుకున్నారట.ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కాగా.. అనేక మంది నెటిజన్లు స్పందిస్తున్నారు. బాహుబలితో పలు చిత్రాల కంపారిజన్ ను ప్రస్తావిస్తున్నారు. స్టార్ హీరో విజయ్ దళపతి పులి మూవీని బాహుబలి కోణంలో ఆలోచించి చేశారని అంటున్నారు. విజయ్ ద్యుయల్ రోల్ పోషించిన ఆ సినిమాను చిమ్బు దేవన్ తెరకెక్కించారు. హన్సిక, శ్రుతి హాసన్ హీరోయిన్లుగా నటించగా.. శ్రీదేవి, కిచ్చ సుదీప్ ముఖ్యపాత్రల్లో కనిపించారు. ఫుల్ వీ ఎఫ్ ఎక్స్ వర్క్ తో రూపొందిన పులి మూవీ డిజాస్టర్ గా మారింది.ఆ తర్వాత మన బాహుబలి మూవీని ఇన్స్పిరేషన్ గా తీసుకుని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్.. మల్టీస్టారర్ మూవీ సంఘమిత్రను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. కానీ ఆ సినిమా సెట్స్ పైకి వెళ్ళలేదు. పలు కారణాల వల్ల ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు కంగువాను కూడా సూర్య సహా మూవీ టీమ్.. బాహుబలితో పోల్చుతుండడంతో పులి, సంఘమిత్ర ప్రాజెక్టుల విషయంలో జరిగిన దాన్ని నెటిజన్లు ప్రస్తావిస్తున్నారు.ఆ చిన్న నెగిటివ్ సెంటిమెంట్ ను బ్రేక్ చేయాలని కోరుతున్నారు. కంగువా మంచి హిట్ అవ్వాలని ఆశిస్తున్నారు. అదే సమయంలో కంగువా మేకర్స్.. మూవీ కంటెంట్ పై ఫుల్ కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు కనిపిస్తున్నారు. ఫస్ట్ పార్ట్.. బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని చెబుతున్నారు. కచ్చితంగా ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుందని అంటున్నారు. కాన్ఫిడెంట్ గా ఉండడమే కాదు.. నార్త్ టూ సౌత్ పెద్ద ఎత్తున సినిమాను ప్రమోట్ చేస్తున్నారు.ఇప్పటికే సూర్య.. ప్రమోషనల్ టూర్ తో బిజీగా ఉన్నారు. నార్త్ సిటీస్ లో తెగ తిరుగుతున్నారు. ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఫ్యాన్స్ తో మీట్ అవుతున్నారు. దర్శకుడు శివ, హీరోయిన్ దిశా పటానీ, మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ తో కలిసి ప్రమోషన్స్ లో సందడి చేస్తున్నారు. అటు నిర్మాత జ్ఞానవేల్ రాజా కూడా వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. త్వరలో భారీ ఈవెంట్స్ ను నిర్వహించనున్నారు. మరి నవంబర్ 14వ తేదీన విడుదల కాబోతున్న కంగువా ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.

## గేమ్ చేంజర్.. కౌంటర్ గట్టిగా ఇవ్వాల్సిందే

గేమ్ చేంజర్.. మెగా అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న సినిమా. దీని కోసం సుదీర్ఘ నిరీక్షణ తప్పట్లేదు. 2021లో మొదలైన సినిమా ఇంకా రిలీజ్ కాలేదంటే అభిమానులు ఎంతగా ఫ్రస్టేట్ అవుతుంటారో చెప్పాల్సిన పని లేదు. ఐతే ఆలస్యం అయితే అయింది.. ఎట్టకేలకు రిలీజ్ డేట్ అయితే అనౌన్స్ చేశారని మెగా ఫ్యాన్స్ సరిపెట్టుకుంటున్నారు. 2025 సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ చిత్రం విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఐతే ఇప్పటిదాకా ఈ సినిమా నుంచి టీజరే రిలీజ్ కాలేదు. కొన్ని పోస్టర్లు, రెండు పాటలతో సరిపెట్టింది టీం. వాటికి రెస్పాన్స్ మరీ గొప్పగా ఏమీ లేదు. మరోవైపు సినిమా బాగా ఆలస్యం కావడం, శంకర్ చివరి చిత్రం 'ఇండియన్-2' దారుణమైన డిజాస్టర్ కావడంతో 'గేమ్ చేంజర్'కు అనుకున్న స్థాయిలో బజ్ క్రియేట్ కాని మాట వాస్తవం.సంక్రాంతి లాంటి క్రేజీ సీజన్లో రానుండడం 'గేమ్ చేంజర్'కు పెద్ద అడ్వాంటేజీనే. కాకపోతే రిలీజ్ టైమింగ్ బాగున్నా సినిమా కంటెంట్ పట్ల ప్రేక్షకుల్లో పాజిటివ్ బజ్ క్రియేట్ చేయడం చాలా అవసరం. శంకర్ మీద అనేక సందేహాలు నెలకొన్న నేపథ్యంలో సినిమా పట్ల అంచనాలు పెంచేలా మంచి టీజర్ వదలాల్సిన అవసరం ఉంది. టీజర్ కనుక ఆశించిన స్థాయిలో లేదంటే మాత్రం సినిమాకు హైప్ పెరగడం కష్టమే. టీజర్ గురించి గతంలో చాలాసార్లు ఊరించి ఊరించి ఉస్సూరుమనిపించారు. ఐతే ఎట్టకేలకు దీపావళి కానుకగా 'గేమ్ చేంజర్' టీజర్ రిలీజ్ చేస్తారని అంటున్నారు. విడుదలకు అప్పటికి ఇంకో నెలన్నరే సమయం ఉంటుంది కాబట్టి టీజర్ రిలీజ్ చేయడంలో ఇంతకంటే లేట్ చేస్తే కష్టం. కాబట్టి దీపావళికి 'గేమ్ చేంజర్' టీజర్ ట్రీట్ ఉంటుందనే ఆశించవచ్చు. మంచి టీజర్ కట్ చేసి వదిలారంటే ఇప్పటిదాకా ఉన్న నెగెటివిటీకి గట్టి కౌంటర్ ఇచ్చినట్లే. కోరుకున్న బజ్ ఆటోమేటిగ్గా వచ్చేస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com